## సంక్షేమ వసతిగృహాలను తనిఖీ చేసిన కలెక్టర్



16లో.. కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 16, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు










2 లో..

### పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి
# ఆరు గ్యారెంటీల టెన్షన్

**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త:**

గత ఎన్నికల్లో కెసిఆర్ ప్రభుత్వాన్ని ఓడించి అనూహ్యంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి మొదటి ఆరు నెలల లోపు జరిగిన ఎంపి ఎన్నికల్లో ప్రజలు 50 శాతం మార్కులే వేశారు. కాంగ్రెస్ పార్టీ పోటీ చేసిన 16 ఎంపీ స్థానాల్లో కేవలం 8 స్థానాలే గెలుచుకున్నా కాని ప్రభుత్వంపై ఆ ఫలితాలు పెద్దగా ప్రభావం చూపలేదు.. ప్రజలు కూడా కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయింది కదా సంవత్సరం వరకు చూస్తామని ప్రజలతోపాటు ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో పాటు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ప్రభుత్వంపై పెద్దగా విమర్శలు చేయలేదు.

ఆసరా పెన్షన్ పెంపు కోసం వృద్ధులు, దివ్యాంగులు

మహాలక్ష్మి పథకం కోసం మహిళలు

విద్యా భరోసా కార్డు, స్కూటీల కోసం విద్యార్థులు

తులం బంగారం కోసం కొత్తగా పెళ్లయిన జంటలు

ఇంకా ఎన్ని నెలలని ఎదురుచూపు..

16లో..



### కబ్జా కోరల్లో
# పల్లె ప్రకృతి వనం!

జిల్లాలో హాట్‌టాపిక్‌గా మారిన వ్యవహారం

ప్రభుత్వ ప్రాపర్టీపైనే కబ్జారాయుళ్ల కన్ను..!

చర్యలు లేకుంటే కలెక్టర్ దృష్టికేనంటు చర్చలు

**కాటారం, ప్రభాతవార్త:**

కాటారం మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని లింగయ్యకుంటలో చేపట్టిన పల్లె ప్రకృతి వనం కబ్జా కోరల్లో కొనసాగుతుంది. ఇటీవలి పల్లె ప్రకృతి వనంలో వేపుగా పెరిగిన చెట్లను కబ్జాదారులు నరికివేశారు. దీంతో స్థానిక పంచాయతీ కార్యదర్శి కాటారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సమాచారం. పల్లె ప్రకృతి వనం కోసం లింగయ్యకుంటలో ఎనిమిది ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. అప్పటి నుండి కబ్జాదారులు సరైన అదునుకోసం వేచి చూసి ఇటీవలె పల్లె ప్రకృతి వనంలో పెరిగిన చెట్లను ఏకంగా తొలగింపజేశారు.ప్రభుత్వ పరంగా ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనంనే ఏకంగా కబ్జాదారులు కబ్జాలు చేస్తుంటే...



2 లో..



### ముగిసిన...
# అమ్మల పండుగ

**తాడ్వాయి ప్రభాతవార్త, (15ఫిబ్రవరి) :**

భక్తులు కోరినకోర్కెలు తీర్చిన సమ్మక్క సారలమ్మల పండుగ శనివారంతో ముగిసింది. జాతర పరిసరాల్లో చెట్లకింద కూడా వేలాది మంది విడిది చేసి వంటావార్పు చేశారు. విడిది గృహాల్లో కూడా దూరప్రాంతాలు, పొరుగు రాష్ట్రాల భక్తులు, ప్రముఖులు ఉండటం విశేషం.. మాఘశుద పౌర్ణమి పురస్కరించుకుని తేది12 నుంచి 15 దాక మినిజాతర అంగరంగ వైభవంగా జరిగింది. గతంలో కంటే ఈసారి బాగా జరగడం విశేషంగా ఉంది. ఫున్నమివెన్నెల పులకరించింది.. భక్తులు ఆశించిన విధంగా దర్శనం చేసుకున్నారు..గద్దెలకు ఎటుచూసిన రెండు కిలోమీటర్ల,దూరంలో గురువారం నిండు పండుగ రోజున అడవిలో చెట్లకింద ఉన్నారు.

కొనసాగుతున్న జాతర మొక్కులు

సల్లంగ సూడాలని పూజారులు పూజలు..

భక్తులు మొక్కులతో పులకరించిన మేడారం

అందరికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి

కుంభమేళాను తలపించిన మినిజాతర

మళ్లీవారం తిరుగుపండుగ..

# పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆరు గ్యారెంటీల టెన్షన్

మొదటిపేజీ తరువాయి

అయితే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 14 నెలల తర్వాత వచ్చే పంచాయతీరాజ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో పాటు ఆరు గ్యారెంటీల టెన్షన్ పట్టుకుంది.. పంచాయతీ ఎన్నికల్లో ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు మహిళలు,వృద్ధులు, విద్యార్థులే పంచాయతీ ఎన్నికలను ప్రభావితం చేస్తారు. వీరిని ప్రసన్నం చేసుకుంటే తప్ప అధికార పార్టీకి పంచాయతీ ఎన్నికల్లో గట్టెక్కడం కష్టమే...

### ఆరు గ్యారంటీలతోనే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్...

గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ పార్టీ అప్పటి పిసిసి అధ్యక్షుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ అధినాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లతోపాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వంద రోజుల్లో ఆరు గ్యారెంటీల తో పాటు మరో నాలుగు వందల ఇరవై హామీలను గుప్పించారు... ఆ హామీలకు కూడా ముందుగానే గడువు విధించుకున్నారు. ఇంటింటా తిరుగుతూ హామీలు అమలు చేస్తామని గ్యారెంటీ కార్డులపై సంతకాలు పెట్టి మరీ ఇచ్చారు... ఆ హామీలను నమ్మిన ప్రజలు గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీని కాదని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 14 నెలలు పూర్తయిన హామీలు అమలు చేయకపోవడంతో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల కోసం పల్లెల్లోని ప్రజలు గత 14 నెలలుగా ఎదురుచూస్తున్నారు

### అటకెక్కిన ఆరు గ్యారెంటీలు...

గత నవంబర్ మాసంలో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చింది.. కానీ ప్రస్తుతం ఆరు గ్యారెంటీలలో ఒక గ్యారెంటీలోని సగం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పూర్తిస్థాయిలో అమలవుతున్నది... ఇక 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ పాక్షికంగా అమలవుతుంది.. ఆరు గ్యారంటీలలో ప్రధానమైన పథకాలే పెండింగ్లో ఉన్నాయి.. అందులో ముఖ్యంగా గత ప్రభుత్వం 200 ఉన్న వృద్ధాప్య పెన్షన్ ను ఆసరా పెన్షన్ ద్వారా 2000కు పెంచింది.. ఈ పథకానికి కౌంటర్ గా కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి వస్తే గత ప్రభుత్వం ఇంటిలో ఒక్కరికే పెన్షన్ ఇచ్చారని చేయూత పథకం ద్వారా ప్రతి అవ్వ తాతలకు నెలకు 4000 రూపాయలు జనవరి నుండే ఇస్తామని చెప్పిన మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 4000 వస్తాయని ఆశపడ్డ వృద్ధులకు దివ్యాంగులకు ఇప్పటివరకు చేయూత అందడం లేదు. ఇక మహాలక్ష్మి పథకం ఈ పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు 2500/ వారి ఖాతాలో వేస్తామని ఇంతవరకు అమలు చేయడం లేదు.. అలాగే యువ వికాసం ద్వారా ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్య భరోసా కార్డు తో పాటు ప్రతి విద్యార్థినికి స్కూటీ కొనిస్తానని కూడా హామీ ఇచ్చింది ఇంతవరకు ఆ ఊసే లేదు.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక హామీలు కోల్డ్ స్టోరేజి లోనే ఉన్నాయి..

### కళ్యాణలక్ష్మి పథకం ద్వారా జాడలేని తులం బంగారం ...

గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన మానస పుత్రిక అని చెప్పుకుంటున్న కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పెళ్లయిన అమ్మాయికి లక్ష రూపాయలు వధువు తల్లి అకౌంట్లో వేసేవారు... కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పెళ్లి అయిన మరుక్షణమే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రతి ప్రచార వేదిక మీద హామీ ఇచ్చారు గత 14 నెలలుగా ఎన్నో వివాహాలు జరుగుతున్న తులం బంగారం గురించి కానీ కళ్యాణ లక్ష్మి పథకం పైగాని ముఖ్యమంత్రి కానీ రాష్ట్ర మంత్రులు స్పష్టత ఇవ్వడం లేదు..

# ముగిసిన... అమ్మల పండుగ

మొదటిపేజీ తరువాయి

### భక్తులతో పులకరిచిన మేడారం

భక్తులు బాగా రావడంతో మేడారం అంతా పులక రించింది. తాగు నీళ్ల సౌకర్యం బాగా ఏర్పాటుచేశారు.. భక్తులకు ఇబ్బంది లేకుండా ఆర్ డబ్ల్యూ,ఎస్ అధికారులు ఎక్కడ కూడసమస్య లేకుండా పనులు చేయించారు. తక్కవ సమయంలొ ఎక్కువ పనులను చేయించి,శభాష్ అని పించుకున్నారు. గతంకంటె ఎక్కువగా భక్తులు తరలివచ్చారు. జంపన్నవాగులో నల్లాలకింద భక్తుల పుణ్యస్నానాలు చేస్తూనె ఉన్నారు. ఆర్ డబ్ల్యూ,ఎస్,నీటిపారుదల శాఖ అధికారులు మంచిగ ఏర్పాట్లను చేశారని కలెక్టర్ అభినందించారు.

### ట్రాన్స్ కోఅధికారుల పరశీలన!

మేడారాన్ని ట్రాన్స్ కో అధికారుల బృందం సందర్శించారు. మొదటగా దేవతలను దర్శించుకున్నారు. అనంతరం జాతర పరిసరాల్లో విద్యుత్ పనుల పనితీరును పరశీరిలించారు. గద్దెల వెనుక వైపున గల ఫీడర్ చానల్లను పరిశీలించి అభినందించారు. గతంలో కంటె ఈసారి ఇంకా మెరుగ్గా ఉండటం అందరి అభిమానం పొందడం దేవతలకు సేవలందించే బాగ్యం కలగడం ఎంతో అదృష్టమన్నారు. ఈకార్యక్రమంలో 1104 యూనియన్ ఆద్వర్యంలో రాష్టకార్యదర్శి వెంకటేశ్వర్లు, సాయిబాబు, రంగారావు, నర్సింగరావు సహస్ర,శంకర్, హరీష్ తదితరులు.

### వచ్చెబుధవారం తిరుగు వారం

వచ్చేవారు తిరుగు పండుగను నిర్వహిస్తున్నట్లు పూజారులు తెలిపారు.



మినిజాతర ముగిసిన వారానికే అమ్మవార్ల తిరుగు పండుగ ఉంటుందన్నారు. గుడులను శుద్దిచేసి పూజలుచేస్తాము అనిపూజారులు సంఘం పెద్దలు సిద్దబోయిన జగ్గారావు తెలిపారు.అప్పటిదాక భక్తులరాక కొనసాగుతునె ఉంటుంది. ఈసారి సౌకర్యాలు మంచిగా ఉన్నాయి. భక్తులరాక పెరిగింది. ఈరోజుచివరి రోజు పూజారులు విశ్రాంతిలో ఉంటారు.

### పొరుగురాష్టాల ప్రముఖులు రాక

మేడారం మినిజాతరకు పొరుగురాష్టాల నుంచి కూడ ప్రముఖులు సందర్శిస్తున్నారు. చత్తీష్ గడ్ నుంచి మాజి మంత్రులు సందర్శించి దేవతలకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు.కుటుంబసమేతంగా మొక్కులు సమర్పించారు. తిరుగు పండుగకు చాలా మంది ఇప్పుడు రానివాళ్లు వస్తారని తెలిపారు.రోడ్లుబాగున్నాయని తెలిపారు. గతంలొ రోడ్లసౌకర్యం బాలేనందున ఇబ్బందులు పడ్డామన్నారు. ఇప్పుడు మాత్రం అక్కడ,ఇక్కడ బాగాచేశారని తెలిపారు.





# స్వచ్ఛంద సంస్థల సేవలు శ్లాఘనీయం

**-1075 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళ పంచడం అభినందనీయం**

**-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం, ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త :

ప్రపంచంలో అన్ని జీవరాశుల కంటే ఉత్తమమైనది మానవ జన్మని, అందులో ముఖ్యమైనది సర్వేంద్రియానం నయనం ప్రధాన మైనవని, ప్రపంచాన్ని చూసేది అంచనా వేసేది కళ్ళతోనే కాబట్టి నిరుపేదలైన గిరిజనులకు ప్రపంచాన్ని చూసేటట్లు సేవలందిస్తున్న లైన్స్ క్లబ్, రెడ్ క్రాస్, మారుతి నర్సింగ్ కళాశాల సభ్యులకు ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం భద్రాచలంలోని మారుతి నర్సింగ్ కళాశాల ఆవరణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పుష్పగిరి కంటి ఆసుపత్రి సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర చికిత్స శిబిరం ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నిరుపేదలైన గిరిజనులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయించి దానికి తగ్గట్లు సౌకర్యాలు కల్పించడం చాలా సంతోషకరమని, మానవసేవే మాధవసేవ అన్న సూక్తిని మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు మరియు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు వారికి లైన్స్ క్లబ్ సభ్యులు సహకారం అందించడంతో మారుమూల ప్రాంత 150 గిరిజన గ్రామాలలో తిరిగి కంటి సమస్యతో బాధ పడుతున్న వారిని గుర్తించి వారికి కంటి పరీక్షలు చేసి చూపు తెప్పించి ప్రపంచాన్ని చూసే విధంగ కృషి చేస్తున్న సభ్యులను గిరిజనులు జీవితాంతం తలుచుకుంటారని అన్నారు. మారుతి నర్సింగ్ కాలేజీలో చదువుతున్న విద్యార్థినిలు చదువుతోపాటు ఇటువంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని గిరిజనులకు సేవలందించాలని అన్నారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గం సభ్యుడు ఇవి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ ఆరో తారీకు నుండి ఫిబ్రవరి 15వ తారీకు వరకు అనగా 102 రోజులలో 26 క్యాంపులు ఏర్పాటు చేసి 1075 మంది నిరుపేద గిరిజనులకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి రెడ్ క్రాస్ సొసైటీ వారి సొంత ఖర్చులతో హైదరాబాద్ కంటి ఆపరేషన్లు చేయించి తిరిగి వారి గమ్యస్థానాలకు జరిగిందని అన్నారు. అనంతరం డాక్టర్ ఎస్ ఎల్ కాంతారావు మాట్లాడుతూ కార్యక్రమానికి ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమం విజయవంతం అవ్వడానికి అహర్నిశలు సేవలందించిన లైన్స్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కళాశాల ఫ్యాకల్టీలు, విద్యార్థినిలకు మరియు వాలంటీర్లకు అభినందిస్తూ ఎటువంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని గిరిజనులకు మరిన్ని సేవలు అందించాలని అన్నారు. అదేవిధంగా ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం అవ్వడానికి కృషిచేసిన డైరెక్టర్లకు, మారుతి నర్సింగ్ కళాశాల ఫ్యాకల్టీలకు, ఇబ్బందికి, విద్యార్థినిలకు ప్రోత్సాహకాలు అందించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏ డి ఎం హెచ్ ఓ చైతన్య, రెడ్ క్రాస్ మరియు లైన్స్ క్లబ్ సభ్యులు సూర్యనారాయణ, సిద్ధులు, సంజీవరావు, శ్రీనివాసరెడ్డి, కామేశ్వరరావు, వెంకట పుల్లయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని గిరిజన భవనంలో ఏర్పాటుచేసిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం భద్రాచలం ఆధ్వర్యంలో భోగ బండారో వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆర్డీవో దామోదర్‌రావుకు, ముఖ్య అతిథులకు కమిటీ సభ్యులు బంజారా సాంప్రదాయపరకారం ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి, భోగ్ బండారో, వింతీ కార్యక్రమం బంజారా సోదరుల సమక్షంలో ప్రతిజ్ఞ చేసిన అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ ... లంబాడీలు దేవుడిగా భావించి సంతసేవాలాలును కొలుస్తారని, సేవాలాల్ జంతుబలికి తీవ్ర వ్యతిరేకి అని,తల్లిదండ్రులను మహిళలను గౌరవించాలని ప్రజలకు ఆయన బోధించారు. ప్రకృతిని వన్యప్రాణులను పరిరక్షించడం ద్వారా మానవజన్మ సార్థకత చేకూర్చుకోవాలని సూచించేవారని,ఒక సంఘసంస్కర్త, ప్రకృతి ప్రేమికుడు ఆధ్యాత్మిక గురువు, బంజారాల సంస్క ృతి సాంప్రదాయాల పరిరక్షకుడు, జాతి ఉద్దారకుడు, భారతదేశంలో 10 కోట్ల కు పైచిలుకు జనాభా కలిగిన బంజారాలు ప్రతి సంవత్సరం సేవాలాల్ జయంతిని జరుపుకుంటున్నారని అన్నారు. అనంతరం గిరిజన సాంప్రదాయ నృత్యమైన బంజారా డాన్స్‌ను, పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన నృత్యాలను వారు తిలకించి ఆనందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఏవో గనియ, దుమ్మగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్, ఏటీడీవో అశోక్, బంజారా సంఘం నాయకులు బన్సీలాల్, కృష్ణ, గోవింద్, రంగ, బాలియా, హరిచంద్ర నాయక్, రాముడు, వీరన్న, శ్వేత, రంజిత్, ఎల్ వెంకటేశ్వర్లు, బి వెంకటేశ్వర్లు, మాలోత్ కీమా, భూక్య సాయి కౌశిక్, దేవా, మదర్, రాంబాబు, చిన్న అర్జీ, సింధు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బంజారా సోదరులు, సోదరీమణులు, విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

## -పోలింగ్ విధులపట్ల పూర్తిపరిజ్ఞానం కలిగి ఉండాలి

## - జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ విధులపట్ల పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండి ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పేర్కొన్నారు. శనివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై సెక్టార్ అధికారులు, ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఒలకు మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 12పోలింగ్ కేంద్రాలకు గాను 1,002ఓటర్లు ఉన్నారని తెలిపారు. అలాగే ఒక రూట్‌కు మూడు మండలాల చొప్పున నాలుగు రూట్‌లను ఏర్పాటు చేశామని, నలుగురు సెక్టోరియల్ అధికారులను నియమించామని, అందులో భాగంగా మొదటి రూట్‌లో జనగామ, లింగాలఘనపురం, రఘునాథపల్లి మండలాలు ఉండగా, రెండవ రూట్ లో కొడకండ్ల, దేవరుప్పుల, పాలకుర్తి మండలాలు, మూడవ రూట్ పరిధిలో చిల్పూర్, స్టేషన్‌ఘనపూర్, జాఫర్గఢ్ మండలాలు రాగా, నాలుగవ రూట్ పరిధికి నర్మెట, బచ్చన్నపేట, తరిగొప్పుల మండలాలు వస్తాయని వెల్లడించారు. ఈ ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించుటలో పీఒలు, ఏపీఒలు, ఓపీఒల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అందుకోసం 17మంది పీఒలు, 18మంది ఏపీఒలు, 37మంది ఓపీఒలు, 18మంది మైక్రో అబ్జర్వర్ లకు విధులు కేటాయించామన్నారు.




ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పీఒలు, ఏపీఒలు, ఓపీఒలు సమన్వయంతో పనిచేయాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎన్నికలసంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు సంబంధించిన ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, ఓటర్లు బ్యాలెట్ బాక్స్ లలో బ్యాలెట్ పేపర్‌తో ఓటు వేస్తున్నందున నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, గడువు లోపు పోలింగ్ కేంద్రం పరిధిలో క్యూ లైన్‌లో ఉన్నవారికి టోకెన్ నంబర్‌లు అందించి ఓటింగ్ వేయించాలన్నారు. బ్యాలెట్‌జారీ, తదుపరి కౌంటర్‌ఫైల్ పై ఓటరు సంతకం తీసుకోవాలన్నారు. పురుష, మహిళా ఓటర్ల సంఖ్యను నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. బ్యాలెట్ పేపరును ఓటరుకు ఇచ్చేటప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అలాగే ఓటర్లు ఓటు హక్కు వినియోగంలో పోలింగ్ సిబ్బంది ఇచ్చిన వాయిలెట్ రంగుపెన్‌తో పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా క్రమసంఖ్యలు వేయాలని తెలిపారు. ఓటరు ఓటువేసే వ్యక్తిపేరు ప్రక్కన 1నుంచి నంబర్లు వేయాలని, నంబర్లు వేయకపోతే ఓటు చెల్లుబాటు కాదని తెలిపారు. పీఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బ్యాలెట్ చెల్లుబాటు కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి బ్యాలెట్ పేపర్ పై పోలింగ్ అధికారి సంతకం చేయాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్‌లను ఓపెన్ చేసి చూపాలని తెలిపారు. వాటికి పకడ్బందీగా సీల్ వేయాలన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తామని వివరించారు. ఫార్మ్16, పేపర్ సీల్ అకౌంట్‌లను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. ఓటరుకు ఎడమ చేతి చూపుడు వేలుకు ఇండిబుల్ ఇంకు పెట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని తెలిపారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోనే పోలింగ్ మెటీరియల్ పంపిణీ (డిస్ట్రిబ్యూషన్), రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అధికార యంత్రాంగం ఏర్పాటు చేసిన వాహనంలో సంబంధిత రూట్ ల ద్వారానే పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వకుండా పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో పోలింగ్ జరిగేలా చూడాలన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం వ్యవహరించకూడదని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకుముందు పోలింగ్ విధులు, నిర్వహణ, పోలింగ్ అధికారులు నింపాల్సిన వివిధ ఫార్మ్ ల గురించి, పోలింగ్ కేంద్రంలో కల్పించాల్సిన కనీస సదుపాయాలు, బ్యాలెట్ పేపర్ లో ఓటరు మార్కింగ్, ఎన్నికల చట్టాల నియమనిబంధనలు, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానం, బ్యాలెట్ బాక్సుల సీలింగ్ విధానంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన బాధ్యతలపై సెక్టార్ అధికారులు, పీఒలు, ఏపీఒలు, ఓపీఒలకు మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, సెక్టార్ అధికారులు, పీఒలు, ఏపీఒలు, ఓపీఒలు, ఎన్నికల విభాగం సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల అభివృద్ధికి కేంద్రప్రభుత్వం ప్రత్యేక బోర్డు ఏర్పాటుచేయాలి

*జనగామ టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*



బంజారాల అభివృద్ధికోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బోర్డు ఏర్పాటుచేసి నిధులు కేటాయించాలని లంబాడి బంజారా నాయకులు అజ్మీర స్వామినాయక్, భూక్య తులసిరామ్ నాయక్ అన్నారు. లంబాడి గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి సందర్భంగా జనగామ పట్టణంలోని జయశంకర్ నగర్ కాలనీ లంబాడి జాతి సాంప్రదాయం ప్రకారం భోగ్ బండార్ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ నియోజకవర్గ పరిధిలోని లంబాడి బంజారా నాయకులు అజ్మీర స్వామినాయక్, భూక్య తులసి రామ్‌నాయక్‌లు మాట్లాడుతూ దేశంలో 12 కోట్ల మంది బంజారా జాతి బిడ్డలు ఉన్నారని కాబట్టి బంజారాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని అదేవిధంగా పార్లమెంటు అదేవిధంగా రాష్ట్రపతి భవనం నిర్మాణానికి భూమి దానం ఇచ్చిన లక్కీ షా బంజారా చరిత్ర బంజారా జాతికున్నదని కాబట్టి దేశవ్యాప్తంగా సేవాలాల్ మహరాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించి క్యాలెండర్ ఇయర్ లో చేర్చి సెలవుదినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా దేశవ్యాప్తంగా ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలని అదేవిధంగా జనగామ జిల్లా కేంద్రంలో బంజారా భవన్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించాలని బంజారా భవన నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని అదేవిధంగా సేవాలాల్ బోధించిన ఐక్యత ఏక్ జాత్ ఏక్ వాత్ ఏక్ సాత్ నినాదాలను ముందుకు తీసుకొని పోతామని బంజారా జాతిని లంబాడీల ఐక్యతను చాటుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు కనకరాజు, నేనావత్ రాజు, తెజావత్ మల్లేష్, గుగులోతు శ్రీనునాయక్, తేజావత్ సంతోష్, రామావత్ మీటియా, గుగులోతురాజు, గిరిజన మహిళలు గిరిజనులు పాల్గొన్నారు.

# సోషల్‌వెల్ఫేర్ గురుకులాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

*స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*



స్టేషన్ ఘన్పూర్ లోని సోషల్ వెల్ఫేర్ గురుకులాన్ని అదనపు కలెక్టర్ శనివారం సంబంధిత అధికారులతో సందర్శించారు. ముందుగా సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. అధికారులతో సమావేశం అయ్యి నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. భోజనం పరిశీలించేందుకు వంటగదిని సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సౌకర్యం పరిశీలిస్తూ, మరుగుదొడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. లైబ్రరీ ని, ల్యాబ్ ను సందర్శించారు. గ్రంథాలయ నిర్వహణపట్ల సంతృప్తిని వ్యక్తంచేశారు. తదనంతరం క్లాస్ రూము లోని ఇంటర్ 2వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో మాట్లాడారు. ప్రణాళికతో విద్యనభ్యసించాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. అనంతరం కొత్తగా ఏర్పడిన స్టేషన్ ఘన్పూర్ మున్సిపాలిటీ ని ఆకస్మికంగా సందర్శించారు. రికార్డుల నిర్వహణ ను పరిశీలిస్తూ 100శాతం పన్నులు వసూళ్ళ చేపట్టాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట స్టేషన్ ఘన్పూర్ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి, ఎపిడిఒ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గిరిజన ఆశ్రమపాఠశాలలో ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు

*జనగామ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*

ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల జనగామలో 286వ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లచ్చిరాం, హెచ్‌డబ్ల్యుఒ హరిచంద్, స్టాఫ్ సెక్రటరీ బి.వాసు పాఠశాలలోని 200మంది విద్యార్థుల సమక్షంలో భోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్టాఫ్ సెక్రటరీ వాసు మాట్లాడుతూ సుమారుగా 300 సంవత్సరాల క్రితమే బంజారా గిరిజనులను ఒక్కతాటిపైకి తేవడానికి, వారిని సన్మార్గంలో నడపడానికి దైవికంగా ముందుకు తీసుకెళ్లడానికి, తన జీవితాన్ని త్యాగం చేసిన మహా వ్యక్తి మహా పురుషుడు సద్గురు శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ అని కొని ఆడారు. బంజారా యువకులు జీవహింస చేయరాదని మత్తు మత్తు పదార్థాలకు బానిస కాకూడదని వారు సన్మార్గంలో నడిచి బంజారా జాతి సంస్కృతి సాంప్రదాయాలను రక్షించాలన్నారు. బ్రిటిష్ వాళ్ళు పరిపాలిస్తున్న కాలంలోనే వాహన సౌకర్యాలు సరిగ్గా లేనటువంటి కాలంలో స్వతంత్ర సంగ్రామం జరుగుతున్న కాలంలో లదిని అనే సంచార జీవనం సాగిస్తున్న గిరిజనులు మందు గుండు సామాగ్రిని తమ రవాణా వ్యవస్థ అయినటువంటి గోవుల ద్వారా సరఫరా చేసేవారని, ఆ విధంగా దేశ సేవలో తమ భాగస్వామ్యాన్ని చూపించారని కొనియాడారు. బంజారా యువకులు, విద్యార్థులు సేవాలాల్ మహరాజ్ చూపించిన దారిలో సన్మార్గంలో జాతికి పునరంకితం కావాలని, దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, రమా, రసుల, సుజాత, లక్ష్మీ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి తరళిస్తున్న వ్యక్తులు అరెస్టు

*ఖానాపురం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

నిషేధిత పదార్థం గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు రూరల్ సీఐ సాయి రమణ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో ఎస్ఐ రఘుపతి తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేస్తుండగా శుక్రవారం ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా వ్యవహరించి పారిపోతుండగా వారిని వెంబడించి పట్టుకోగా వారివద్ద నుండి 9 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎంబి అస్వద్, మోహిద్‌కుమార్, హమీద్‌కుమార్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తులు వ్యసనాలకు అలవాటై గంజాయికి బానిసైనట్లు తెలిపారు. వారి వ్యసనాల ఖర్చుకోసం గంజాయిని అక్రమంగా తరళిస్తున్నట్లు తెలిపారు. సుమారుగా స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ 2,20250 రూ. ఉంటుందని అన్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో కానిస్టేబుల్లు వీరస్వామి, సంతోష్, చందర్‌లు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో....

## -గంజాయి పట్టుకొని ఇద్దరిపై కేసు నమోదు...

మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు అక్రమంగా గంజాయి రవాణా చేస్తుండగా నమ్మదగిన వ్యక్తుల సమాచారం మేరకు చెన్నారావుపేట మండలం లింగగిరి క్రాస్‌రోడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా బండి శ్రావణ్‌కుమార్, రాకేష్ అనే ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై రెండు బ్యాగుల్లో నాలుగు కేజీ గంజాయిని మహబూబాబాద్ నుంచి వరంగల్‌కు తరళిస్తున్నారు. వారి వద్ద నుంచి ద్విచక్ర వామనం గంజాయిని స్వాధీనపరుచుకొని ఇద్దరిపూ కేసు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు.

# కాటారం వార్త

## వన్య ప్రాణుల కోసం విద్యుత్ తీగలు అమర్చితే చర్యలు తప్పవు..

**-కాటారం ఎస్సై మ్యాక అభినవ్**

**-అటవీ వేటగాళ్ళకు కాటారం ఠాణాలో అవగాహన**

**-కాటారం తహశీల్దార్ నాగరాజు ఎదుట బైండోవర్**

*కాటారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



వన్య ప్రాణుల కోసం విద్యుత్ తీగలు అమర్చితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాటారం ఎస్సై మ్యాక అభినవ్ హెచ్చరించారు. శనివారం కాటారం పోలీస్ స్టేషన్‌లో కాటారం మండలం గుండ్రాత్‌పల్లికి చెందిన నలుగురు వన్య ప్రాణుల వేటగాళ్లను పిలిచి కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు ఎదుట రూ.2లక్షల పూచికత్తుతో బైండోవర్ పరిచారు. ఈసందర్భంగా ఎస్సై అభినవ్ మాట్లాడుతూ..అటవీ ప్రాంతంలో విద్యుత్ తీగలు అమర్చడం మూలంగా మూగ జీవులతో పాటు మనుషులు, పశువులు కూడా బలైపోయిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. అంతేగాకుండా పంటపొలాల చుట్టుగాని, అడవిలో జంతువుల కోసం గానీ విద్యుత్ తీగలు పెట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. కార్యక్రమంలో అటవీ అధికారులు, పోలీస్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## కెడిసిసిబి ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

*కాటారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కాటారం బ్రాంచ్ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారెపల్లి(కె)లో క్రాఫ్‌లోన్ తీసుకున్న గంగారం గ్రామానికి చెందిన బొల్లం గణపతి ప్రమావశాత్తు మరణించగా తన పేరుపై సంఘం చేసిన ఇన్సూరెన్స్ డబ్బులైన రూ.లక్ష చెక్కును శనివారం సంఘం ఛైర్మన్ తోటపల్లి ప్రశాంత్ చేతల మీదుగా గణపతి కుటుంబ సభ్యులకు అందజేశారు. డైరెక్టర్ వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కెడిసిసిబి బ్యాంకు మేనేజర్ హరిరామ్ నాయక్, సూపర్‌వైజర్ వెన్నపురెడ్డి రాజిరెడ్డి, స్టాఫ్ అసిస్టెంట్ భాస్కర్, తోటపల్లి తిరుపతి, బాపురెడ్డి, రాంరెడ్డి, సొసైటీ సిఈఓ ఎడ్ల సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

*కాటారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

బంజారా సేవా సంఘం అధ్యక్షులు లావుడియా రమేష్ నాయక్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని శనివారం కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్‌చేసి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అజ్మీరా రవీందర్ నాయక్, హట్కర్ రాములు నాయక్, కిషన్ నాయక్, హట్కర్ దేవా నాయక్, హట్కర్ సమయా నాయక్, పాడియా రాజు నాయక్, హట్కర్ రమేష్ నాయక్, హట్కర్ సక్కారం నాయక్, అజ్మీర గోపీ నాయక్, పరంసింగ్ నాయక్, రాజారాం నాయక్, జయపాల్ నాయక్, జితేందర్ నాయక్, విట్టల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాట ఫలితంగానే తునికాకు టెండర్లకు ఆహ్వానం

**పెండింగ్ లో ఉన్న రూ.18 లక్షల బోనస్ వెంటనే చెల్లించాలి**

**తునికకు సేకరణ దారులకు భీమా సౌకర్యం కల్పించాలి**

**తునికాకు కట్ట రేటు, కళ్లదార్ల కమిషన్ పెంచాలి..**

**తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్**

*మహాముత్తారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టీఏజీఎస్ ) పోరాట ఫలితంగానే రాష్ట్రంలో తునికి టెండర్లను ప్రభుత్వం ఆహ్వానించిందని తునికాకు సేకరణదారులకు ఉపాధి దొరకబోతుందని టిఎజిఎస్ జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. జనవరి నెల అయిపోయిన తునికాకు కొనుగోలు టెండర్లను పిలవకపోవడంతో సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల హైదరాబాద్ అరణ్య భవన్ ఎదుట ధర్నా నిర్వహించి సిసిఎఫ్ డోబ్రేరియల్ కి పలు డిమాండ్లతో కూడిన మెమోరాండం ఇచ్చి ప్రభుత్వాన్ని వత్తిడి చేయడం ఫలితంగా ప్రభుత్వం దిగివచ్చి తునికాకు టెండర్లను ఆహ్వానిస్తున్నట్టు తెలియజేసిందని అన్నారు. 14 ఏజెన్సీ జిల్లాల్లో 196 యూనిట్ల పరిధిలోని గిరిజనులు ఇతర పేదలు వారి తర్వాత రెండో పంటగా తునికాకు సేకరణపై ఆరు లక్షలకు పైగా, బీడీ పరిశ్రమపై ఏడు లక్షల మందికి పైగా ఆధారపడి జీవనం సాగిస్తున్నారని గుర్తు చేశారు. ఇన్ని లక్షల మంది ఉపాధి కల్పించే సహజమైన పంట నిర్లక్ష్యానికి గురి కావడం రాష్ట్ర ప్రభుత్వ పేదలకు ఉపాధి కల్పించాలని చిత్తశుద్ధి లేకపోవడం ఒకటైతే, కేంద్ర బిజెపి సర్కారు కుట్రపూరితంగా అటవీ హక్కుల చట్టాన్ని తూట్లు పొడుస్తూ, చిన్న తరహా అటవీ ఉత్పత్తుల సేకరణకు కూడా అడ్డుపడడం దారుణమని మండిపడ్డారు. కార్పొరేట్లకు అడవులను కట్టబెట్టే ప్రయత్నంలో భాగంగానే ఆదివాసులను పాలకులు క్రమంగా అడవులకు దూరం చేస్తున్నారని ఎండగట్టారు. ఫిబ్రవరి మొదటి వారంలోనే పోలింగ్ కొమ్మకొట్టే ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉండే చేయలేదన్నారు. ఇప్పటికైనా వెంటనే (ప్రూనింగ్) కొమ్మకొట్టే ప్రక్రియ పూర్తి చేయాలని అదేవిధంగా నాలుగేళ్లుగా పెండింగ్లో ఉన్న రూపాయలు 18కోట్ల తునికాకు సేకరణ దారులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా తునికాకు సేకరణ దారులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు భీమా సౌకర్యం కల్పించాలని, యాభై ఆకుల కట్ట రేటు ఆరు రూపాయలకు పెంచాలని, లోడింగ్ అన్లోడింగ్ చార్జీలు అదేవిధంగా కళ్ళేదారుల కమిషన్ పెంచాలని వారు డిమాండ్ చేశారు.

## సంత్ సేవాల్ అందరికీ ఆదర్శ ప్రాయం

**-గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ రాజేందర్**

**-గురుకులంలో ఘనంగా జయంతి ఉత్సవాలు**

*కాటారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



సంత్ సేవాలాల్ సామాన్యునిగా జన్మించి అసామాన్యునిగా ఎదిగిన గొప్ప మహనుభావుడని, అతను ఎదిగిన తీరు అందరికీ ఆదర్శ ప్రాయమని గిరిజన బాలుర గురుకులం కళశాల ప్రిన్సిపాల్ హెచ్.రాజేందర్ అన్నారు. శనివారం సంత్ సేవాలాలన 286వ జయంతిని పురస్కరించుకొని గురుకులంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పూజారిగా వ్యవహరించిన గుగులోతు హరిపుషన్ భోగ్ భండారో కార్యక్రమాన్ని వారి సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. కార్యక్రమంలో డిసిఓ/ప్రిన్సిపాల్ హెచ్.రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, డిప్యూటీ వార్డెన్ నరేష్, భూక్య రాజు, నరసింహా సర్దార్ సింగ్, స్వాతి, అధ్యాపక, ఉపాధ్యాయ బృందం, పీడి, పిఈటి కోచ్ బృందం, బోధనేతర సిబ్బంది వీరయ్య, మల్లయ్య, పెండ్యాల సత్యనారాయణ, మధు, శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.

## గట్టుచప్పడుగా శిశువు విక్రయం...?

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

గుట్టుచప్పుడుగా కొంత మంది వ్యక్తులు చిన్నారి శిశువును విక్రయించిన సంఘటన మండలంలో ఆలస్యంగా వెలుగుచూసింది. తెలిసిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఓ గ్రామంలో గతంలో దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. కాగా ఇటీవలే ఆమె ప్రసవించి ఆడశిశువుకు జన్మనిచ్చిందన్నారు. అలాంటి చిన్నారిని పెంచాల్సిన తల్లిదండ్రులు గుట్టుచప్పుడుగా విక్రయించారన్నారు. కొంతమంది మధ్యవర్తులు ఈ దంపతులతో మాట్లాడి వారిని ప్రలోబాలకు గురి చేశారన్నారు. దంపతుల ఆర్థిక పరిస్థితి పోషించలేరనే సాకు చూపి మధ్యవర్తులు ఈ తతంగం నడిపారన్నారు. కాగా ఇంట్లో ఉండాల్సిన పసికందు కనిపించడం లేదని ఆ గ్రామంలో ఆనోట ఈ నోట బయటకు రాగా చర్చంశనీయంగా మారింది. ఏదేమైనా గతంలో సైతం మండలంలో ఇలాంటి ఘటనలు జరిగిన సందర్భాలు కనిపించాయి. అయినప్పటికి మధ్యదళారులు ఇలా వ్యవహరిస్తుండటంతో ప్రభుత్వ యంత్రాంగం, సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారని పలువురు వాపోతున్నారు.

## నేత్రపర్వంగా కొనసాగుతున్న సీత రామచంద్రస్వామి ప్రతిష్టాపన మహోత్సవాలు

**వేద పండితుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న పూజలు**

**సోమవారం ప్రతిష్టాపన మహోత్సవం**

**గ్రామంలో పండుగ వాతావరణం**

*గణపురం ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



మండలంలోని చెల్పూర్ గ్రామంలో శ్రీ సీతారామ ఆంజనేయ వేణుగోపాల స్వామి దేవాలయం ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయిశుక్రవారం నుండి సోమవారం వరకు పూజా కార్యక్రమాలు కొనసాగనున్నాయి ఈనెల 14వ తేదీన శుక్రవారం ప్రారంభమైన పూజలు 17వ తేదీ వరకు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా శనివారం ఉదయం 700 గంటలకు యాగశాల ప్రవేశం ద్వారతోరణ ధ్వజ కుంభ ఆరాధన మూర్తి కుంభ ఆరాధన శాంతి పాఠం అగ్నిప్రతిష్ఠ మూల మంత్ర మూర్తి మంత్రహోవనము నిత్యపూర్ణహుతి మూర్తులకు సంచగవ్యసోక్రణ వాస్తు హోమం పరియగ్నీకరణం తీర్థ ప్రసాద వితరణ.సా 6 గంటలకు శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం ద్వార ధ్వజ కుంభఆరాధన నిత్య హోమం జలాధివాసం నిత్యహుర్ణాహుతి తిర్థ ప్రసాద వితరణ. కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పేద పండితులు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా చెల్పూర్ గ్రామంలో పండుగ వాతావరణ నెలకొంది.



## ఎర్రబెల్లి గ్రామంలో లోడి సచ్చేంత సంస్థ ఆధ్వర్యంలో కుంటకట్ట మరమ్మత్తు

*వేలేరు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త.*

ఈరోజు ఎర్రబెల్లి గ్రామం వేలేరు మండలం హానంకొండ జిల్లాలో లోడీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గుంటకట్ట మరమ్మతులు చేయడానికి చేయూతనిచ్చారు. గుంటకట్ట మరమ్మత్తుల ద్వారా గ్రామంలోని ప్రజలకు



ఆయకట్టు రైతులకు నీటి నిల్వలను ఏర్పర్చి వారి భూగర్భ జలాలను నీటితో నింపటానికి గాను చేత నిస్తుందని ఆ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఇన్నా రెడ్డి వివరించారు. ఇవే కాకుండా గ్రామంలోని నిరుపేద రైతులకు రకరకాల చేయూతలిస్తూనారు. భూమిలేని నిరుపేద కూలీలకు కోళ్ల పంపిణీ అతి తక్కువ ధరలో పంపిణీ చేస్తూ వారి జీవనోభృతికి చేయూతనిస్తున్నారు. సన్నకారు రైతులకు కావలసిన ఫెర్టిలైజర్ పురుగు మందులను అతి తక్కువ ధరలు వారికి సహాయాన్ని అందిస్తున్నారు ఇప్పుడు ఇందులో భాగంగా గుంటకట్టల మరమ్మత్తులు జంగల్ కటింగ్ చెరువు తవ్వకాలు చేపడుతున్నారు ఈ కార్యక్రమంలో లోడీ సంస్థ డైరెక్టర్ ఇన్నారెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్ సతీష్ రెడ్డి, ఆర్ల రెడ్డి, నాగేశ్వరరావు, మండల్ ఫీల్డ్ కోఆర్డినేటర్ శీను, నాలుగు గ్రామాల ఫీల్డ్ ఆర్గనైజర్ కందుకూరి విజయ్ చందర్ మరియు ఆయకట్టు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్

### వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజనీకాంత

*ఫిబ్రవరి 15, ప్రభాతవార్త బాలసముద్రం :*

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజున శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి కార్యక్రమాన్ని పులి రజనీకాంత్ నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ గారి చిత్రపటానికి పూలమాలలు



వేసి నివాళులు అర్పించారు. అనంతరం పులి రజనీకాంత్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ జయంతిని కేసీఆర్ గారు సెలవు దినంగా, ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని అన్నారు. ఈ సమస్త జీవకోటికి మాతృరూపం స్వీకరించాలని సేవాలాల్ బోధించారని తెలిపారు. హింస పాపమని, మత్తు, ధూమ పానం మానవాళికి శాపం అని అన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్ మహిమలు అద్భుతమైనవని అన్నారు. సేవాలాల్ మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని తెలిపారు. సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహాలను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని పులి రజనీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు దూలం వెంకన్న, పానుగంటి శ్రీధర్, సౌరం రఘు, చారి, మహేష్, రఘు, వెంకన్న, దేవేందర్, ప్రణయ్, విష్ణు, రాకేష్ పాల్గొన్నారు.

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సేవాలాల్ జయంతి ఉత్సవాలు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*

సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో శనివారం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బంజారా అధ్యాపకులు విద్యార్థులు సంయుక్తంగా కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ




కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.జ్యోతి హాజరై ప్రత్యేక పూజలో బంజారాలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతీ ఒకవిద్యార్థి సేవాలాల్ యొక్క జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సేవాలాల్ మహారాజ్ అనుసరించిన మంచిమార్గంను సమాజంలో ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్, బీజేపీ రాష్ట్ర నాయకుడు మదనలాల్, బంజారా అధ్యాపకులు డాక్టర్ బి.ప్రసాద్, జర్పుల చందులాల్, డాక్టర్ అజ్మీర రమేష్ నాయక్, డాక్టర్ కోర్ర రాజేందర్, డాక్టర్ జి.విజయ, భూక్యా రాజునాయక్, శ్రవణ్, సర్దార్ బంజారా విద్యార్థులు పాల్గొన్నారు.

## యుజీసీ నూతన ముసాయిదా పత్రాలు దగ్ధం

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*

దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన యూజీసీ నూతన ముసాయిదా2025 దేశసమైక్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధమని, ఇది భారత రాజ్యాంగం వివిధ రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కాలరాయటమేనని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటీ పృథ్వి అన్నారు.శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం మొదటి గేటు ముందు పి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో ఇటీవల యూజీసీ తీసుకువచ్చిన నూతన ముసాయిదా2025 పత్రాలు దగ్ధంచేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంపాటి పృథ్వి మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం విశ్వవిద్యాలయాల మనుగడను నిర్వీర్యం చేసి, వాటి స్వయం ప్రతిపత్తిని ప్రశ్నార్థకంగా మార్చే కుట్రపూరిత విధానాలు అనుసరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలని,యూజీసీ నూతన ముసాయిదాను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, రాష్ట్ర నాయకులు కావ్య, పి.అనూష, కె.యు. కన్వీనర్‌బాలు, నాయకులు గణేష్, వంశీ, వినయ్, యాదగిరి, హరికృష్ణ, సాయి, శ్రీజ, సాధన, రాజశేఖర్, పృథ్వీరాజ్, చారి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఊకాల్ గ్రామంలో లెంకలా మాధవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షులు

*రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 15*

గౌరవ పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారి ఆదేశాల మేరకు. ఈరోజు రాయపర్తి మండలం, ఊకల్ గ్రామానికి చెందిన,కాంగ్రెస్ పార్టీ నాయకులు కీ,,శే,,లెంక్కల మాధవ రెడ్డి గారు, గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా,ఈరోజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,వారి కుమారులైన లెంక్కల నవీన్ రెడ్డి లెంక్కల సతీష్ రెడ్డి గారిని,పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన. మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మాది టీపీటీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు వల్లపు కుమార్ , గ్రామ పార్టీ అధ్యక్షులు బూడిద రవి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్రా మల్లయ్య, మండల నాయకులు పాల శీను, రావుల వెంకటరెడ్డి,చెవు కాశీనాదం, బందపెల్లి బిక్షపతి, ముడిక యాకయ్య, లంకెల ప్రవీణ్ రెడ్డి, మెరుగు సంతోష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## చైతన్యం వైపు నడిపించిన ధర్మప్రభోధకుడు సేవలాల్ మహారాజ్

### -కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*

చైతన్యం వైపు నడిపించిన ధర్మప్రభోధకుడు శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ ఎస్సీ ఎస్టీసెల్ సంచాలకులు డాక్టర్ తుమ్మల రాజమణి అధ్యక్షతన విశ్వవిద్యాలయ ఆడిటోరియం పరిసర ప్రాంతంలో శనివారం సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా నిర్వహించిన మహా బొగ్‌భండారోలో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు,




పరిశోధకులు, ఉద్యోగుల నుద్దేశించి ప్రసంగించారు. ధర్మం వైపు నడిపించిన వ్యక్తి సేవలాల్ అని, మన మూలాలు మరువవద్దు అన్నారు. విద్యార్థులు సేవలాల్ మహారాజును స్ఫూర్తి గా తీసుకోవాలన్నారు. విశ్రాంత బోటనీ విభాగ ఆచార్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు ఆచార్య ఎ.సీతారం నాయక్ మాట్లాడుతూ నేటి బంజారాయువత బంజారా సంస్కృతిని మరువవద్దు అన్నారు. భారతదేశంలో 12కోట్ల మంది బంజారాలు ఒకే బాషా మాట్లాడుతున్నారన్నారు. వారి బాషాను 8వ షెడ్యూల్ లో చేర్చాలని, బంజారాలు ప్రకృతిబిడ్డలు, వారి గోత్ర వ్యవస్థ గొప్పది, పవిత్రమైనది, వారి బాష భావోద్వేగం, వారి వివాహ వ్యవస్థ సుదీర్ఘమైనది, వారి జీవన విధానంపై పరిశోధనలు జరగాలని, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం మాట్లాడుతూ జయంతులు, వర్ధంతులకే పరిమితం కావద్దు, ఉద్యోగ సాధనగా కృషి చేయాలన్నారు. వారిని వారి ఆశయాలను, స్ఫూర్తిగా చేసుకోవాలన్నారు. సభ అధ్యక్షులుగా వ్యవహరించిన డాక్టర్ తుమ్మల రాజమణి తన ప్రారంభ పలుకులలో గొప్ప సంస్కర్త సేవలాల్ మహారాజ్ అన్నారు. బంజారా హక్కుల పోరాట యోధుడు సేవలాల్ మహారాజ్ అన్నారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు డాక్టర్ బి.రమ, డాక్టర్ చిర్రరాజు, డాక్టర్ ఎన్.సుదర్శన్, డాక్టర్ దీపాజ్యోతి, ఆచార్య టి.మనోహర్, ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి, ఆచార్య ఈసంనారాయణ, డాక్టర్ కే. మమత, తేజావత్ జావేర్, పూజారి రామచందర్, డాక్టర్ రాజునాయక్ పాల్గొన్నారు. విశ్వవిద్యాలయ అతిథిగృహం నుంచి విద్యార్థులు బంజారా నృత్యాలతో ప్రాంగణం చేరుకున్నారు. సాంప్రదాయ బద్ధంగా పగిడిలను ధరించి పూజను నిర్వహించి ప్రసాద వితరణ గావించారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

*దుగ్గొండి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

మండలంలోని మర్రిపల్లి గ్రాఆమానికి చెందిన ఒలిగె నగేష్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం మృతుడి కుటుంబాన్ని సోదరులు ఒలిగె రవి, కిషన్‌లను నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసింగ్ డ్యాగం శివాజీ పరామర్శించి ఓదార్చారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరె కుల సంఘం అధ్యక్షులు ఇటుకాల నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి అంబరి రవి, ఉపాధ్యక్షులు బూరుగుల దేవరాజు, కోశాధికారి అల్లాపురం ప్రదీప్, పాలకవర్గ సభ్యులు మల్లయ్య, డ్యాగం నర్సింగరావు, అంబిరి రాజు, కుడుతాల రాజేశ్వర్‌రావు, గద్దె నర్సింగరావు, సుమన్, ఒలిగె నవీన్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలి

**ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

**ములుగు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో ఫిబ్రవరి 20న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమం గోడపత్రికలను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర నాయకులు బొమ్మెడ సాంబయ్య, కుర్రి అయిలయ్య సంయుక్తం గా మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇంటిట సౌభాగ్యం అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు మరిచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన వాగ్దానాలు పద్నాలుగు నెలలు గడుస్తున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు తయారాయిందన్నారు. నిరంకుశపాలకు స్వస్తి చెప్పి తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు పూర్తిస్థాయి ప్రజాస్వామిక పాలన అందిస్తామని మాటలకే పరిమితమైందని అన్నారు. కేసీఆర్ పాలనలో దగా పడిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పటే విధంగా కాంగ్రెస్ పాలన చేస్తూన్నారని అన్నారు. రైతు బంధుని తము అధికారంలోకి రాగానే ప్రతి ఎకరానికి 15000 చెల్లిస్తామని ప్రకటించి కేవలం 12 వేల రూపాయలు పరిదితం చేశారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మంజూరు పారదర్శకంగా సాగకుండా స్థానిక శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యుల ,తదితర ప్రజాప్రతినిధులు కూడా కమిటీని పేదలకు ఇచ్చిన ఇళ్లను ఇంటి స్థలాలను ఫైనల్ చేస్తుందని రేవంత్ సర్కార్ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి సంవత్సరంలోపే రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తారన్నా సర్కార్ ఈ 14 నెలల కాలంలో నిండా 50 వేల ఉద్యోగాలు భర్తీ చేయలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న సుమారు నాలుగు లక్షల



ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి సుమారు 40 లక్షల నిరుద్యోగ యువతీ యువకులకు వివిధ రంగాల్లో ఉపాధి హామీ కల్పించాలన్నారు. ఆరు నెలల కాలం గడవకముందే దేశంలో పేరు కలిగిన మేధావి ప్రొఫెసర్ జి హరగోపాల్, ప్రగతిశీల మహిళా సంఘం పిఒడబ్ల్యు సంధ్యతో పాటు వందలాది మంది విప్లవ సంస్థ నాయకులను కార్యకర్తలపై కుట్ర కేసులు మోపుతూనే వస్తున్నదన్నారు. గత ప్రభుత్వాల వలె బూటకపు ఎన్కౌంటర్లు ఇటీవల ములుగు ఎన్కౌంటర్ వరకు కొనసాగుతూనే ఉన్నాయని జీవించే హక్కులు కాల రాస్తుందని, ఈ నియంతృత్వ ఫాసిస్టు విధానానికి స్వస్తి చెప్పాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 20వ తేదీన హైదరాబాదులో తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు ఈశ్వర్ అక్క, రమ,సుధాకర్ రెడ్డి,శ్రీకాంత్,చిరంజీవి,దాసు,పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్ధికి తల్లిదండ్రులు తోడ్పాటు నందించాలి

**ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కమిటీ చైర్మన్**
**కారు పోతుల యాదగిరి**
**జడ్పీహెచ్ఎస్ లక్ష్మీదేవి పేట పాఠశాల ఇన్చార్జి**
**ప్రధానోపాధ్యాయురాలు పద్మ**

**ములుగు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** విద్యార్థులను పాఠశాలకు రెగ్యులర్ గా పంపించే విధంగా వారి తల్లిదండ్రులు కృషి చేయాలని ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ కారు పోతుల యాదగిరి అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట జడ్పీహెచ్ఎస్, ఎంపీపీ ఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పద్మ సూత్రాల రవి ల అధ్యక్షతన ఉపాధ్యాయులు కొండ్ల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శనివారం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అందులో భాగంగానే ములుగు విద్యాశాఖ అధికారి జి. పానిని పర్యవేక్షణలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతంగా నడుస్తున్నాయని



వారు తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు హాజరుకావాలని అందుకు ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని అన్నారు. పాఠశాలకు రెగ్యులర్ గా రాని విద్యార్థుల ఇంటికి ఉపాధ్యాయులు వెళ్లి తీసుకురావడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పసర లో సద్గురు శ్రీ సేవలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు



**గోవిందరావుపేట ప్రభాతవార్త** టెస్టా ఆధ్వర్యంలో పసర గ్రామంలోని బంజారాల ఆరాధ్య సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను శనివారం నాడు భూక్య సుమలత సక్రు నాయక్ ఇంటి వద్ద ఘనంగా అంగ రంగ వైభవంగా జరుపుకున్నారు. అదేవిధంగా మండల నాయకులు తదితర ప్రజా ప్రతినిధులతో పాటు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బంజారాల నాయకులు ఎల్, హెచ్, పి,ఎస్. జిల్లా అధ్యక్షుడు రస్పుత్ సీతారాం నాయక్ , ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహ నాయక్ ఈ కార్యక్రమానికి హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా టేస్టా జిల్లా అధ్యక్షుడు భూక్య సక్రు నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మార్గాన్ని ఆదర్శంగా తీసుకోవాలని వారి బాటలో నడవాలని బంజారా సాంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించాలని బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాదివేసి ఆచరించి చూపారని, ఆ తరుణంలో బంజారా లు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు, అవసరమైన యుద్ధసమాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారు అన్నారు. ఆ క్రమంలో బ్రిటిష్,ముస్లిం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయిందని, ఈ పరిస్థితులలో బంజారా జాతి సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారని, సేవలాల్ మహారాజ్ బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుందని ఆయన అన్నారు. సీతారాం నాయక్ మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ జయంతి సెలవు దినంగా ప్రకటించి ఘనంగా జరుపుకునే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకట కృష్ణ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి లు మాట్లాడుతూ, సేవాలాల్ మార్గంలో బంజారా లు ఎదగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పురుగుజు వెంకన్న , జెట్టి సోమన్న , పంగ శీను , శ్రీకాంత్, లకావత్ నరసింహ , ధరావత్ పున్నం నాయక్, ఆర్ ఐ.రాజేందర్ టీటీ పత్రి పున్నం,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చంద్రకాంత్ , కె రఘురాం , బి. దేవా , లావుడియా జోగా , భూక్య బాబురావు, అంజి, శేటియా ,తేజ ,సుమలత, భద్రమ్మ, శ్రీరాములు ,సూర్యం ,ఉమేష్ శివరాం, గోపి, సదర్ లాల్, పీరమ్మ ,ఐరా వతి, మంగమ్మ, బిక్య, తదితరులు పాల్గొన్నారు

# దేవతలకు ట్రాన్స్ కో అధికా రుల మొక్కులు

**మేడారంలో పనుల పరశీలన**

***తాడ్వాయి ప్రభాతవార్త(15ఫిబ్రవరి)***

ట్రాన్స్ కో అధికారుల బృందం మేడారాన్ని సందర్శించారు రాష్ట్రయూనియన్ అధ్వర్యంలో మేడారం రావడం ఇదేమొదటి సారిగ సందర్శన చేశారు. జాతరపరిసరాలలో పర్యటించి పనులను పరశీలించి బాగున్నాయన్నారు. గతంలోను చేశారు. కాని ఈసారి మెరుగ్గా ఉండటం, నిరంతర సరఫరా జరిగింది. నిరంతర ఫీడరచానల్ పెంచారని తెలిపారు. దేవతలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. ఈకార్యక్రమంలో రాష్ట్రనాయకులు వెంకటేశ్వర్లు, కార్యదర్శి సాయిబాబు, రంగారావు, నర్సింగరావు, సాహస,శంకర్, హరీష్ తదితరులు ట్రాన్స్ కో అధికారులు జాతరలను సందర్శించి స్థానికు లకు షలహాలు సూచనలిచ్చారు.

# ములుగు వార్త

## 100 శాతం 10వ తరగతి లో ఫలితాలు సాధించాలి

**మండల విద్యాశాఖ అధికారి తాళ్లపల్లి ప్రభాకర్**



**ములుగు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 100 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యే విధంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు కృషి చేయాలని వెంకటాపూర్ మండల విద్యాశాఖ అధికారి తాళ్ల పల్లి ప్రభాకర్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట, నల్ల గుంట వెంకటాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పదవ తరగతి లో గత సంవత్సరం ఫలితాలను బేరీజు చేసుకొని ఈ విద్యా సంవత్సరం విద్యార్థులకు మంచి బోధన జరిపి పరీక్షలకు సంసిద్ధులను చేయాలని ఆయన సూచించారు. పరీక్షల సంసిద్ధతకు ప్రత్యేక తరగతులను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం,,,అధికారు లక్ష్యం

**ఎస్సి కాలనీలో చేతిపంపు మరమ్మత్తులు,**
**ఊరిలో బోరు నుంచి నీటి సరఫరా, కార్యదర్శి పర్యవేక్షనలో పనులు..**



**తాడ్వాయి ప్రభాతవార్త (15 ఫిబ్రవరి)** ప్రజల ఆరోగ్యం లక్ష్యంగా పనులుచేపడుతున్నారు. మండలంలోని రంగాపురంలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఎస్సీకాలనిలో చేతిపంపును గ్రామపంచాయతీ సిబ్బంతో కలసి పనులుచేశారు., కాలనీ ప్రజలకు తాగునీళ్ల సౌకర్యం కలిగింది. ఇదిలా ఉండగా ఊరిలోని బోరు మరమ్మత్తుకు చేరుకుంది, దానికి కొత్తమోటారు .అమర్చడంతో, నీటిసరఫరా ఆయింది దానిచుట్టు పక్కలఇండ్లలో తాగునీటి సమస్య పరిస్కారం అయింది. రంగాపురం జి పిలో కొత్తపెల్లి, ఎస్సికాలనీ, హైస్కూల్ ఆవరణ ఏరియాలలో తాగునీరు సమస్యలేకుండా చేశారు. కార్యదర్శి పనులను పర్యవేక్షన చేశారు. గ్రామంలో ఏ సమస్య నెలకొన్న అధికారులు దృష్టికితేవాలని కార్యదర్శి గ్రామస్తులకు సూచించారు. సమస్యలను గ్రామసభలలో రైతులు, మహిళలు,యువకులు, విద్యార్థులు తెలపాలని సూచించారు.ఉప,సర్పంచ, కారోబార్, గ్రామపంచకయతీ సిబ్బంది వార్డునెంబర్లు తదితరులు. ప్రజల ఆరోగ్యం బాగా ఉండెందుకు చేతిపంపులు, బోర్లు,మీషన్ భగీరథ, కేసిఆర్ నల్లాల్లో బ్లీచింగ్ చేస్తున్నారు. సీజనల్ వ్యాదులు తాగునీళ్ల వలన రాకుండా ముందగానె అప్రమత్తం అయ్యారు. రెండు రోజులుగా ఈపనులు చేస్తున్నారు .కలుషితం లేకుండా శుభ్రమైన నీటిని అందించుటకు పటిష్టమైన చర్యలు చేపట్టారు. తాగునీళ్ల సమస్య తలెత్తకుండా పనులుచేస్తున్నారు. రంగాపురం,కొత్తపెల్లి,ఎస్సీ కాలనీ ప్రజలుహర్షం వ్యక్తంచేశారు.

## పుట్టగూడెం తండాలో ఘనంగా సేవాలాల్ జయంతి ఉత్సవాలు

*రాజాపేట ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

దేశానికే ఆదర్శమని బోధనలు అన్ని వర్గాల వ్యక్తులకు మార్గదర్శకంగా నిలిచాయని నిర్వాహకులు రాంజీ నాయక్ చౌహాన్ అన్నారు. రాజాపేట మండలం పుట్టగూడెం తండాలో సేవాలాల్ మహారాజ్ గుట్టపై గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు సంతు సేవాలాల్ చరిత్ర పాఠ్యాంశాలలో చేర్చాలని కోరారు. బంజారాలలో చైతన్యం నింపిన మహోన్నత వ్యక్తిగా ఆయన కొనియాడారు. ముందుగా సేవాలాల్ మహారాజ్ ఆరాధ్య దైవమైన మెరమ్మ యడి కి గ్రామంలోని మహిళలందరూ కలిసి వేప కొమ్మలు పసుపు నీళ్లతో బంజారాల వేషధారణలో నృత్యాలు చేసుకుంటూ అమ్మవారికి జలాభిషేకం చేసి తమ దేవుడిలా కొలిచే సేవాలాల్ మహారాజ్ కి గ్రామస్తులు భోగ్



బండార్ హోమం చేశారు. ఈ కార్యక్రమంలో గోర్సిక్ వాడి మోటివేషన్ సేవాలాల్ సేన అధ్యక్షులు రాములు నాయక్ గ్రామ పెద్ద మనిషి లచ్చ నాయక్ రాజపేట మండలం తాసిల్దార్ దామోదర్ మండల ఎం పి ఓ కిషన్ స్పెషల్ ఆఫీసర్ చంద్రారెడ్డి ఏ ఎస్ ఐ ప్రకాష్ ఆర్ ఐ పంచాయతీ కార్యదర్శి శశికాంత్ గౌడ్ సేవాలాల్ జయంతి కార్య నిర్వాహకులు రాంజీ నాయక్ చౌహాన్ నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

*తుర్కపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*




యాదాద్రి భువనగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ జిల్లా సెలక్షన్ ను శనివారం నిర్వహించారు. తెలంగాణ మోడల్ స్కూల్, కాలేజ్ విద్యార్థులు వెయ్యముల అంజలి, ఆకుల పూజ, దాసారం రాధిక, గుండెబోయిన భార్గవి, గౌరబోయిన ప్రవల్లిక లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ పల్లె రమేష్ రెడ్డి తెలిపారు .యాదాద్రి భువనగిరి జిల్లా జట్టు కెప్టెన్గా ఎయ్యాముల అంజలి నియమించినట్లు తెలిపారు .వీరు ఈనెల 20 నుండి 23 వరకు వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే 34వ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు

## గ్రామీణ వ్యవసాయంపై భాగస్వామ్య కార్యక్రమం

*రాజాపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

రాజపేట రైతు వేదికలో శనివారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల విద్యార్థినులు మాట్లాడుతూ గ్రామంలో గల సహజ వనరులు వాటి వినియోగం, మౌలిక సదుపాయాలను, పంటలను, పరిస్థితిలను, సమస్యలు సాధ్యమైన పరిష్కారాలు ఇతర అంశాలను గ్రామస్తుల, రైతుల, అధికారుల భాగస్వామ్యంతో తెలుసుకొని గ్రామ సామాజిక పటం, చపాతీ పటం, సమస్యల పరిష్కార చెట్టు, కాలక్రమం, వనరుల పటం, ప్రాధాన్యత ర్యాంకింగ్, కాలానుగుణ విశ్లేషణ పటాల ద్వార వ్యవసాయ కళాశాల విద్యార్థినులు వివరించారు. రాజాపేట గ్రామంలో స్ఫూర్తి , స్రవంతి, నిషిత , నజ్రాన గ్రామంలో మొదలగు విద్యార్థినులు వివరించారు. ఈ కార్యక్రమాంతరం, రాజాపేట గ్రామ వ్యవసాయ విద్యార్థినులు వరిలో



అధిక దిగుబడికి పాటించాల్సి న మెళకువలను రైతులకు, గ్రామస్తులకు శిక్షణా కార్యక్రమం ద్వారా వివరించారు. ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. బి. అనిల్ కుమార్, శాస్త్రవేత్త మధుశేఖర్, గ్రామ అభ్యుదయ రైతులు జస్వంత్, సిద్ధులు , శ్రీశైలం , ఉమేష్ , ఉపేందర్ , ఏఈఓ అంజయ్య లు పాల్గొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థినీలు కె . స్ఫూర్తి జి . స్రవంతి టీ . నిషిత ,నజ్రానా లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్గొన్నారు.

## కైలాసపురం వార్షికోత్సవానికి రావాలంటూ మంత్రి పొన్నంకు ఆహ్వానం

*, ఫిబ్రవరి 15 రాజాపేట ప్రభాతవార్త*



కైలాసపురం వార్షికోత్సవానికి రావాలంటూ మంత్రి పొన్నంకు ఆహ్వానం హుస్నాబాద్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో పత్రిక అందజేసిన అంజయ్య స్వామి రాజాపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవా రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన కైలాసపురం ఆలయ అర్చక స్వాములు అంజయ్య స్వామి శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. హుస్నాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో కైలాసపురం ఆలయ అర్చక స్వాములు ఈనెల 23వ తేదీన జరిగే ఆలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేయగా తప్పక హాజరవుతున్నట్లు మంత్రి తెలిపారు. మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన కైలాసపురం ఆలయ అర్చక స్వాములు అంజయ్య స్వామి శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. హుస్నాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్త శ్రీనివాస్ ఆధ్వర్యంలో కైలాసపురం ఆలయ అర్చక స్వాములు ఈనెల 23వ తేదీన జరిగే ఆలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేయగా తప్పక హాజరవుతున్నట్లు మంత్రి తెలిపారు.

## యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి

*బీబీనగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:*



యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టోన్ క్రషర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని నెమరగొముల సమీపంలో గల మీది తండాలో పరిధిలోని శ్రీ కంచల మైసమ్మ దేవి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం క్రికెట్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ దిరావత్ వెంకటేష్ నాయక్, వైస్ చైర్మన్ రమావత్ కిషన్ నాయక్, నాయకులు కురుమిండ్ల కృష్ణారెడ్డి, ఆముదాల పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కంచల మైసమ్మ దేవి బ్రహ్మోత్సవాలు

*బీబీనగర్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:*



మండలంలోని నెమరగొముల సమీపంలో గల మీది తండా పరిధిలోని శ్రీ కంచల మైసమ్మ 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. వందల సంవత్సరాల క్రితం వెలిసిన అమ్మవారి ఆలయంలో ప్రతి సంవత్సరం శాశ్వత ధర్మకర్తలు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మెట్టు మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. ఆలయంలో శనివారం గణపతి పూజతో ఉత్సవాలను ప్రారంభించారు ఆదివారం కంచల మైసమ్మ అమ్మవారికి మీది తండ తో పాటు నెమరగొముల గ్రామం ప్రజలు భక్తులు అమ్మవారికి బోనాలతో ఊరేగింపుగా వెళ్లి నైవేద్యాలు సమర్పిస్తారు. దేవాలయం అభివృద్ధి కొరకు అవుషాపూర్ గ్రామానికి చెందిన కవాడి వామన్ రెడ్డి 50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శాశ్వత ధర్మకర్త పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, స్టోన్ క్రషర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ ధీరావత్ వెంకటేష్ నాయక్ వైస్ చైర్మన్ రమావత్ కిషన్ నాయక్, సంకూరి బాలయ్య సుంకరి యాదిరెడ్డి ఆముదాల చంద్రయ్య, కురిమిండ్ల కృష్ణారెడ్డి, ఆముదాల పాండు గౌడ్, ఆముదాల రవికుమార్ గౌడ్, వంగూరి జంగయ్య యాదవ్, కొలిచెల్మె బాలరాజు, వంగూరి శివకుమార్, మెట్టు శ్రీకాంత్, చందర్ నాయక్, సురేష్, పరమేష్, జగన్, భత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులకు అవగాహన

*గుండాల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*



మండలం గ్రామీణ వైద్యులకు నెఫ్రాన్ కిడ్నీ సెంటర్ , మాతృక సంతాన సాఫల్య కేంద్రం హాస్పిటల్స్ వారిచే గుండాల మండల కేంద్రంలో గ్రామీణ వైద్యులకు వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేంద్ర, ప్రదీప్, మరి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సుధాకర్ రావు, గ్రామీణ వైద్యుల మండల శాఖ అధ్యక్షులు పొడి శెట్టి వెంకన్న, ప్రధాన కార్యదర్శి సోమలింగాచారి ,జిల్లా ఈసీ మెంబర్స్ శ్రీనివాస్, యాదగిరి, గ్రామీణ వైద్యులు ఆనంద్, రమేష్, కొండలరావు, మధు ,సైదులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి

*నేరేడుచర్ల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని శనివారం నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద సంత్ సేవాలాల్ చిత్రపటానికి నేరేడుచర్ల ఎస్ఐ రవిందర్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ఎస్టీ సెల్ నియోజకవర్గం అధ్యక్షుడు లావుడ్యా శీనునాయక్ ,మలోతు శంకర్ నాయక్, అబినాయక్, శ్రీరామ్ నాయక్, బాలకృష్ణ, వినయ్, కిరణ్, హరి తదితరులు పాల్గొన్నారు



## యుద్ధ ప్రాతిపదికన వాహనాలకు మరమ్మత్తులు చేపట్టాలి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**బల్దియా వాహన షెడ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్.....**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

యుద్ధప్రాతిపదికన గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ వాహనాలకు మరమ్మత్తులు చేపట్టాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. హనుమకొండ బాల సముద్రంలో గల వాహన షెడ్ ను శనివారం కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరమ్మతులకు గురైన వాహనాల వివరాల తో పాటు షో రూమ్ లకు తరలించి మరమ్మతులకు చేపట్టబడుతున్న భారీ వాహనాల వివరాలను, ఎప్పుడు మరమ్మతులకు పంపించారో తేదీతో సహా తెలియజేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.వెహికల్ షెడ్డులో నిరుపయోగంగా పడి ఉన్న వాహనాల జాబితా ను అందజేయాలని వాటిని వినియోగించకుండా ఉండడానికి గల కారణాలు తెలియజేయాలని చెత్త తరలింపునకు ఉపయోగించే వాహనాలలో ప్రస్తుతం వినియోగంలో ఉన్న వాహనాలు మరమ్మతులకు గురైన వాహనాల సమాచారాన్ని అందజేయడం తో పాటు వెహికల్ షెడ్డు ఆవరణలో ఉన్న మొత్తం వాహనాలు వెహికల్ నెంబర్ లతో సమగ్ర సమాచారం తో నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ,ఈ ఈ మహేందర్, శానిటరీ సూపర్ వైజర్ నరేందర్ ఏ ఈ ఫణి ,శానిటరీ ఇన్స్పెక్టర్ అనిల్ స్మార్ట్ సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

*ఫిబ్రవరి 15, ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్ :*

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదనపు కలెక్టర్



సంధ్యారాణి తో కలసి శనివారం పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## ధామేరలో 33కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల కారణంగా పవర్ సప్లై బంధు.....

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలములోని అతిపెద్ద గ్రామపంచాయితీ అయినా దామేర గ్రామ పంచాయితీలో 33కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లో దాదాపు 5 గంటల పాటు



పవర్ సప్లై ఆగిపోవడం పై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నందున అధికారులు స్పందించారు లో ఓల్టేజ్ కారణంగా సప్లై ఆగిపోవడం జరిగిందని పై అధికారులు చూచన మేరకు సబ్ స్టేషన్ ను మరమ్మత్తులు చెయ్యడం జరిగిందని వినియోగదారులు గమనించాలని ఈ సంధర్భంగా పై అధికారులు మీడియాతో అన్నారు......

## విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి.

**విద్యార్థి దశలోనే ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలి.**

**సంకల్ప బలంతోనే లక్ష్యలను సాధించవచ్చు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి.**

**స్ఫూర్తి కార్యక్రమంలో వరంగల్ డిఆర్డిఓ కౌసల్యాదేవి**

*ఫిబ్రవరి 15 ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్:*

విద్యార్థులు మంచి క్రమశిక్షణ కలిగి ఉండి, దృఢ సంకల్పం పట్టుదలతో లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ) వరంగల్ డిఆర్డిఓ కౌసల్యదేవి విద్యార్థులకు ఉద్బోధించారు శనివారం వరంగల్ జిల్లా రాయపర్తి లో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమానికి డిఆర్డిఓ కౌసల్యాదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యసాధనే ధ్యేయంగా ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా ఉన్నంత చదువులు చదివి తల్లిదండ్రులు గురువులకు పేరు ప్రఖ్యాతలను తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దన్నారు. అంతేకాకుండా నేడు పిల్లలు స్మార్ట్ ఫోన్ ల ఆకర్షణకు లోనై తమ బంగారు భవిష్యత్తును బొగ్గిపాలు చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు స్మార్ట్ ఫోన్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించవలసిన బాధ్యత ఎంతగానో ఉందన్నారు. నేటి పిల్లలే రేపటి బావి భారత పౌరులని, మంచి ఉన్నత విద్యను అభ్యసించి దేశ భవిష్యత్తుకు బంగారు బాటలు వేయుటకు పునాది కావాలని ఆశాభం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్యాన్ని పరిరక్షించడం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ విద్యాలయం ప్రిన్సిపల్ వివిధ శాఖల అధికారులు ఉపాధ్యాయులు సెర్ప్ సిసి చెవ్వ యాదగిరి పాఠశాల విద్యార్థిని పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

*ఫిబ్రవరి15 ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్:*

అధికారులందరు సమన్వయంతో పనిచేస్తూ పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టరేట్ విసి సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశాన్ని శనివారం కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 21నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పదో తరగతి పరీక్షలను సజావుగా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని. పదో తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 49



పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 9237 మంది విద్యార్థులు హాజరు కానున్నట్టు కలెక్టర్ తెలిపారు. వీరిలో 5107 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా 4130 మంది ప్రైవేటు విద్యార్థులున్నారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్ ను, డిపార్ట్మెంటల్ అధికారిని, 550 ఇన్విజిలేటర్లను ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించామని అన్నారు. 17 రూట్ లను ఏర్పాటు చేసి రూట్ ఆఫీసర్లను నియమించామని కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్‌రూమ్, పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ ఎస్ ఎస్ సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీసులను ఆదేశించారు. పరీక్షల సమయంలో ఆయా కేంద్రాల పరిసరాల్లో జిరాక్సు షాపులు మూసివేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్‌వో కు సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు సరైన సమయంలో పరీక్షాకేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద మంచినీరు, పారిశుధ్యం కల్పించాలని మునిసిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఎన్పీడీసీఎల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష ముగిసిన తరువాత జవాబు పత్రాలను నిర్దేశించిన స్పాట్ వాల్యుయేషన్ సెంటర్‌కు చేర్చేలా పోస్టల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేస్తూ పదో తరగి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, డీఈఓ జ్ఞానేశ్వర్, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, టిజి ఆర్టీసీ డిపో మేనేజర్ మోహన్, బల్దియా అదనపు కమిషనర్ జోనా, పోలీస్ సిఐ రాజు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులకు ఎమ్మెల్యే దొంతి ఆశీర్వాదం

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

నూతన దంపతులను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీర్వదించారు. మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో కూస సుగుణ మల్లారెడ్డి దంపతుల కుమారుడు రవికుమార్ మనీష వివాహ వేడుకలు శనివారం జరిగాయి. అలాగే లింగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల రాజు శ్రీలత దంపతుల కుమారుడు సందీప్- దేవిశ్రీల వివాహ వేడుకలు జరుగతా అందులో పాల్గొన్న ఎమ్మెల్యే నూతన దంపతులను ఆశీర్వదించారు. వీరి వెంట పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి, మాజీ ఎంపిపి వీరారెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, నెక్కొండ అధ్యక్షుడు అశోక్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, తప్పెట రమేష్, మండల యూత్ అధ్యక్షుడు హరీష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గూడ మహేందర్, సుదర్శన్‌పటేల్, దేవేందర్, కుమారస్వామి, రాజేందర్, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ సదస్సులో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

*భీమదేవరపల్లి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:*

వ్యవసాయ రంగ బ్యాంకింగ్ పైఅంతర్జాతీయ సదస్సులో మాజీ ఎమ్మెల్యే ఎం సి ఆర్ సి అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు. పూణేలో జరిగే సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ కోపరేషన్ అండ్ ట్రెనింగ్ ఇన్ అగ్రికల్చర్ బ్యాంకింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 13 నుండి 15 వరకు జరిగిన అంతర్జాతీయ సదస్సులో ముల్కనూర్ కోఆపరేటివ్ సొసైటీ సక్సెస్ స్టోరీ ని అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అంతర్జాతీయ సహకార సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు



# ట్రాఫిక్ అవగాహన పార్కుల ఏర్పాటుకు ఏకశిలా విద్యాసంస్థల చేయూత

## ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

విద్యార్థులలో రహదారి భద్రత మరియు ట్రాఫిక్ అవగాహన పెంపొందించడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ట్రాఫిక్ అవేర్నెస్ కోసం పాఠశాలల్లో ఏర్పాటు చేయడం తప్పనిసరి అని రవాణా శాఖ కమిషనర్ శ్రీ కే సురేంద్రమోహన్ తెలిపారు. విద్యార్థులకు చిన్న వయసు నుండే ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రతా చర్యలు మరియు బాధ్యతాయుతమైన ప్రయాణ అలవాట్లపై అవగాహన కల్పించడానికి ఈ పార్కులు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఎంతో మంది యువత



ట్రాఫిక్ నియమాలు పాటించకుండా, క్రమశిక్షణ లేకుండా వాహనాలను నడుపుతూ, ప్రమాదాల పాలవుతున్నారని, ఇటువంటి నివారించడానికి పాఠశాలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులను ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు, ఈ పార్కుల ఏర్పాటుతో విద్యార్థుల్లో కీలకమైన ట్రాఫిక్ క్రమశిక్షణ పెంపొందించి సురక్షితమైన రహదారులను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండి ట్రాఫిక్ నియమాలు, రహదారి భద్రత గురించి రవాణా శాఖ కమిషనర్ గారి చొరవను అభినందించారు. ఈ ప్రాజెక్టు అమల్లో తమ విద్యాసంస్థల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు, ప్రాథమిక దశలోనే పిల్లలకు ట్రాఫిక్ నిబంధనల గురించి అవగాహన కల్పించడం చాలా అవసరం అని, ఈ దృక్పథాన్ని నిజం చేసేందుకు అధికారులతో కలిసి పని చేయడానికి మేము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఏకశిలా విద్యా సంస్థలు సంపూర్ణ విద్యనే కాకుండా సామాజిక బాధ్యతలో తమ వంతుగా ప్రయత్నాలు కొనసాగిస్తాయని, విద్యార్థులకు అవసరమైన జీవన నైపుణ్యాలను నేర్పించడంలో ఏకశిలా విద్యా సంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేజోనేన్స్ మరియు సర్వాంగ్య విద్యాసంస్థల చైర్మన్ ఆర్, వి నాగేంద్ర కుమార్ , కె ఎస్ ఆర్ పబ్లికేషన్స్ మరియు పవర్ ప్రింటర్స్ అధినేత డాక్టర్ కె ఎస్ ఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకస్మికంగా మరణించిన పోలీసులకు అండగా ఉంటాం ..

## మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్కు అందజేసిన సిపి

వరంగల్ క్రైమ్, ప్రభాతవా

ఆకస్మికంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ భద్రత నుండి మంజూరైన చెక్కును వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం అందజేసారు. వివరాల్లోకి వెళితే నర్సంపేట పోలీస్ స్టేషన్




లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జనార్దన్ గత సంవత్సరం సెప్టెంబర్ 7 వ తేదిన అనారోగ్యం తో మరణించాడు. దీనితో తెలంగాణ పోలీస్ భద్రత పథకం ద్వారా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి మంజూరు చేసిన 7లక్షల 89 వేల ల రూపాయల చెక్కులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ సతీమణి లీలకు అందజేసారు, ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు, శాఖపరంగా రావల్సిన బెనిఫిట్లను అందజేసేందుకు తక్షణ చర్యలు గైకొనాల్సిందిగా పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో అదనపు డీసీపీ రవి,పరిపాలన విభాగం ఏవో రామకృష్ణ స్వామి, సెక్షన్ సూపరింటెండెంట్ రమాదేవి, సహాయ సిబ్బంది శ్రవణ్ పాల్గొన్నారు.

# సామాజిక,సాంస్కృతిక, చైతన్యాన్ని నింపిన మహానీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్

## టి జి ట్రాన్స్కో ఎస్టీ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాజా నాయక్..

## ఘనంగా శ్రీ శ్రీ సేవాలాల్ 286వ జయంతి వేడుకలు

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ సేవాలాల్ 286వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ములుగు రోడ్డు లోని టీజీ ట్రాన్స్కో సి.ఈ జోనల్ కార్యాలయ ప్రాంగణంలో టీజీ ట్రాన్స్కో ఎస్టి అసోసియేషన్ వరంగల్ జోన్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ




సందర్భంగా శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు...! అనంతరం టీజీ ట్రాన్స్కో ఎస్టి అసోసియేషన్ వరంగల్ జోన్ అధ్యక్షుడు వాంకుడోత్ రాజానాయక్ మాట్లాడుతూ..బంజారాల్లో సామాజిక,సాంస్క ృతిక, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, దేశభక్తిని నింపిన మహానీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు.వీరుడిగా, సంఘ సంస్కర్తగా, దార్శనికుడిగా, వైతాళికుడిగా ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయిన సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని తెలిపారు...ఈ కార్యక్రమంలో ఎస్టి అసోసియేషన్ ఎన్పీడీసీఎల్ కంపెనీ సెక్రటరీ అజ్మీర. శ్రీరామ్ నాయక్, సీఈ 400 కే.వి పుల్లయ్య, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మోహన్, బోజ్యా, రవికుమార్, తిరుపతి, ప్రసాద్,చంద్రకళ, గిరిజన ఉద్యోగులు పాల్గొన్నారు...

# వరంగల్ నగరాన్ని స్వచ్ఛ వరంగల్ గా రూపొందించాలి

## మానవ వ్యర్థాలు ఎఫ్ ఎస్ టి పి ప్లాంట్లకు తరలించాలి.

## బయట డంపు చేస్తే కఠిన చర్యలు

## అమ్మవారిపేటలో ఎఫ్ ఎస్ టి పి ప్లాంట్లు పరిశీలించిన మేయర్ సుధారాణి

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

నగరంలో ఇళ్లలో నుండి సేకరించే మానవ వ్యర్థాలను అమ్మవారిపేట లోని కేంద్రాలకు తరలించాలని సెప్టిక్ ట్యాంక్ క్లినర్లు, డ్రైవర్లు బయట మానవ వ్యర్థాలు డంప్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మేయర్ గుండు సుధారాణి హెచ్చరించారు.శనివారం వరంగల్ అమ్మవారిపేటలో 25 కే ఎల్ డి పాత ఎఫ్ ఎస్ టి పి కేంద్రాలు తనిఖీ చేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్2025 పోటీలో భాగంగా, స్వచ్ఛత విధానాలు అమలు పరచాలని, రెండు కేంద్రాలు నిరంతరంగా నడిపించాలని సాంకేతిక నిపుణులను ఆదేశించారు. ఒక కేంద్రం విద్యుత్తు మోటార్స్ మరమ్మత్తులు తొందరగా పూర్తి చేయాలని కోరారు. స్మార్ట్ సిటీ పథకం ద్వారా చేపడు తున్న 150 కే ఎల్ డి కొత్త కేంద్రం పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల్లో నూతన కేంద్రంలో మానవ వ్యర్థాలు శుద్ధీకరణ ప్రారంభించాలని మేయర్ సుధారాణి సూచించారు. వరంగల్ నగరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చి దిద్దేందుకు ప్రజలు సహకారం అందించాలని కోరారు.మానవ వ్యర్థాలను ఆధునిక పద్దతిలో శుద్ధిపరిచేందుకు తగిన కేంద్రాలు సిద్దంగా ఉన్నాయని తెలిపారు.






# సఖి సేవలను మహిళలు ఉపయోగించుకోవాలి

## ఎలాంటి సమస్య ఎదురైనా 181 హెల్ప్ లైన్ కు ఫోన్ చేయాలి..

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

సఖి సేవలను మహిళలు ఉపయోగించుకోవాలని సఖి సెంటర్ కేస్ సభ్యులు భారతి, అనూష మహిళలను కోరారు. సఖి కార్యక్రమం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళ శిశు సంక్షేమ శాఖ మరియు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. సఖి యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను తెలియజేయుటకు సఖి సెంటర్ కేస్ వర్కర్ భారతి ,అనూష ,



పాల్గొని సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను వివరించారు సఖి ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ కౌన్సిలింగ్ సహాయం, వైద్య, సహాయం, సహాయం పోలీస్ సహాయం తాత్కాలిక వసతి న్యాయ సహాయం ఐదు రకాల సేవలను గురించి తెలుపుతూ చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన ఉండాలని కోరారు. సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు తెలుపుతూ గృహ హింస లైంగిక వేధింపులు పనిచేసేచోట వేధింపులు అత్యాచారాలు ఇలాంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పనిచేస్తుందని సఖి సెంటర్ లు సిబ్బంది 24 గంటలు పని చేస్తాయని మహిళలకు ఎలాంటి సమస్య ఎదురైనా 181 మహిళ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అదేవిధంగ 08702452112, 7382983088 అనే నెంబర్ లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు తక్షణ సహాయం అందించ బడుతుంది అని వివరించారు. ఈ సదస్సులో సీసీ శ్రీనివాస్ ,ఆర్ పి శ్రీదేవి , సమైక్య లీడర్ శోభ గారు , ఎస్ హెచ్ జి మెంబర్స్ లు పాల్గొన్నడం జరిగింది.

# రేవంత్ రెడ్డి సర్కారుకు కృతజ్ఞతలు....

## సొసైటి బ్యాంక్ చైర్మన్ రవీందర్ గౌడ్...

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండల కేంద్రములో ఉన్న ది విశాల సహకార సంఘం అధ్యక్షులు డైరెక్టర్లు సహకార సంఘంలో మాట్లాడిన విషయాలపై అధ్యక్షులు శ్రీ పతి రవీందర్ గౌడ్ మీడియాకు వివరించారు ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ఈనెల మార్చి లో ముగియనున్న సహకార సంఘం చైర్మన్ డైరెక్టర్ల పదవీకాలం ముగియ ఉన్నందున ఇంకా ఆరు నెలలు పొడిగించడం ఆనంద దయకమని వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందడం కోసం చైర్మన్ డైరెక్టర్లు అవసరమని రేవంత్ సర్కార్ ఈ సందర్భంగా అన్నారని సహకార బ్యాంకులను అభివృద్ధి చేసుకోవడంలో తమ వంతు బాధ్యతగా కాంగ్రెస్ సర్కార్ ఉన్నట్లు వారన్నారు ఈ కార్యక్రమంలో శ్రీపతి రవీందర్ గౌడ్ తో పాటు వైస్ చైర్మన్ శేషగిరి డైరెక్టర్లు బరిదుల రాజిరెడ్డి ముప్పు మహేందర్ మంతూర్తి సమ్మయ్య. నాగిల్ల కృష్ణమూర్తిశర్మ శ్రీనివాస్ పోచయ్య గౌడ్ మొదలగు వారు ఉన్నారు...

# వివాహాది కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్..

ప్రభాత వార్త ఎల్కతుర్తి

ఎల్కతుర్తి మండలం లోని ఇంద్రనగర్ గ్రామ కార్యదర్శి గంభేట స్వామి వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ హాజరై నూతన వధూరాలను ఆశీర్వదించారు వారితో పాటు సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ ఇంద్రనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు అంబాల రాజ్ కుమార్, సాతూరి చంద్రమౌళి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి కీర్తనల వివాహము హుజురాబాద్ పట్టణంలోని సాయిరూప ఫంక్షన్ హాల్ లో వివాహ వేడుకలు జరగగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినట్లు వారన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు



# డీఎస్సీ2008 అభ్యర్థులకు పాఠశాలల కేటాయింపు

**జనగామ టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

డీఎస్సీ-2008 ద్వారా గుర్తించబడి జిల్లాకు కేటాయించబడిన 33మంది అభ్యర్థులకు కాంట్రాక్ పద్ధతి ద్వారా శనివారం జిల్లాకేంద్రంలోని



కౌన్సిలింగ్‌లో పాఠశాలలను కేటాయించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.రమేష్ తెలిపారు. అపాయింట్ మెంట్ఆర్డర్ పొందిన వారు సోమవారం రోజు సంబంధిత మండల విద్యాశాఖ అధికారి దగ్గర రిపోర్ట్ చేసి, రూ.100 బాండ్ పేపరుతో పాటు మీ సర్టిఫికెట్ జీరాక్స్ కాపీలను అందచేసి జాయినింగ్ ఆర్డర్ పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సిబ్బంది ఎసీజిఇ రవికుమార్, యాదగిరి, మల్లికార్జున్, శ్రీధర్, నూరొద్దీన్, మెరుగురామరాజు, కిరణ్, జిల్లా ఉపాధ్యాయ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు..

**జనగామ టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాలో 13వరోజు శనివారం స్పెల్ 3 ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగాయి. ఈసందర్భంగా జిల్లాలో జరిగిన మొదటి, రెండవ సెషన్‌లలో భాగంగా మొత్తం 866మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా శనివారం జరిగిన ప్రాక్టికల్‌పరీక్షలకు జిల్లాలో మొదటిసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విభాగంలో 573మంది విద్యార్థులకు గాను 64మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 509మంది విద్యార్థులు హాజరయ్యారు. రెండవసెషన్‌లో జనరల్ అండ్ ఒకేషనల్ విద్యార్థులు 397మంది విద్యార్థులకు గాను 20మంది విద్యార్థులు గైరాజరు కాగా, 377మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం రెండుసెషన్‌లలో కలిపి 970మంది విద్యార్థులకు గాను 84మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 866మందివిద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఈసందర్భంగా ప్రాక్టికల్ పరీక్షలను (డీఐఈవో) జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే.జితేందర్‌రెడ్డి జనగామలోని పలు పరీక్షాకేంద్రాలను సందర్శించారు. అలాగే జిల్లా పరీక్ష నియంత్రణ అధికారులు ఎస్.శ్రీనివాస్, వి.శేఖర్ జఫర్‌గడ్, జనగామ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు తెలిపారు.

# పాలకుర్తిలో సేవాలాల్ జయంతి వేడుకలు

**పాలకుర్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ జయంతిని శనివారం గిరిజనులు కోలాహలంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాజీవ్ చౌరస్తాలో గిరిజనుల సాంప్రదాయ వస్త్రాలను ధరించి వారు ఆటపాటలతో సందడి చేశారు. చౌరస్తాలో సందడి వాతావరణం, రాజీవ్ చౌరస్తా నుంచి ఆలయ ప్రాంగణంవరకు ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బంజారా సమాజానికి గొప్ప మార్గదర్శకులుగా, సమాజ సాంస్కృతిక, ఆధ్యాత్మిక అభ్యున్నతికి విశేషంగా సేవ చేశారన్నారు. ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. సేవాలాల్ సమస్త మానవాళికి ప్రేరణగా నిలిచారన్నారు. సేవాలాల్ సిద్దాంతాలు, సద్గుణాలు సమాజంలో సత్యం, ధర్మం, సమానత్వం స్థాపనకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల భాస్కర్ నాయక్, బ్లాక్ అధ్యక్షుడు సత్యనారాయణ, మండలాధ్యక్షుడు కుమారస్వామి, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎల్ఐసీ చెక్కు అందచేత

**నర్మెట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

నర్మెట మండలం వెల్దండకు చెందిన గూటం నరసయ్య ఎల్ఐసి జీవన్ ఉమాంగ్ రూపాయలు రెండు లక్షల విలువ చేసే పాలసీ తీసుకొని ఏడాది




ప్రీమియం చెల్లించిన ఆరు మాసాలకు గుండెపోటుతో మృతి చెందాడు కాగా సంస్థ ప్రతినిధులు రూపాయలు రెండు లక్షల 9,600 విలువ చేసే చెక్కును మృతుని కుటుంబానికి శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఎల్ఐసి జనగామ బ్రాంచ్ ఎస్ బిఎం హరిలాల్, ఏబీఎన్ ధోనిలాల్, డివో మధు, ఏజెంట్ పిట్టల నరేష్, తాజా మాజీ సర్పంచ్ నర్రా వెంకట రమణారెడ్డి, తాజా మాజీ వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, మాజీ ఎంపిటిసి వంగభూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్‌తోపాటు పొగాకు ఉత్పత్తుల సీజ్.. కేసునమోదు

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

ఎలాంటి అనుమతులు లేకుండా నిడిగొండ గ్రామ శివారు వాగు నుండి అదే గ్రామానికి చెందిన మాలరాజు అనే వ్యక్తి శుక్రవారం రాత్రి సమయంలో



అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా ఇసుక ట్రాక్టరును పట్టుకున్నారు. ఈసంఘటనలో పోలీసులు ఇసుక ట్రాక్టర్లు సీజ్ చేసి మాల రాజు, అతని డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రఘునాథపల్లి గ్రామ శివారులోగల కోమల్ల టోల్ ప్లాజా వద్ద వెంకటాయపాలెం గ్రామానికి చెందిన నూనెముంతల రాజు అనే వ్యక్తి ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తుండగా పోలీసులు తనిఖీ చేసి రెండు వేల రూపాయల విలువ గల నిషేధిత పొగాకు ఉత్పత్తులను సీజ్ చేసి రాజుపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

**తరిగొప్పుల, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

బంజారాల ఆరాధ్యదైవం, సంఘ సంస్కర్త, జాతి ఉన్నతికి కృషి చేసిన ఆధ్యాత్మిక మార్గదర్శి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగా సేవాలాల్ సేన అన్ని గ్రామాల, మండలశాఖ ఆధ్వర్యంలో మండలపరిధిలోని జాలుబాయి తండా, అమర్ఘడ్ క్షేత్రం, జ్వాలాముఖి దేవాలయంలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం బోగ్ బండారో కార్యక్రమం చేసి, జగదాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సేవలాల్ సేన మండల అధ్యక్షుడు సభావట్ అల్పతి నాయక్, జుమ్లాల్ నాయక్, రాజునాయక్, జానునాయక్ తదితరులు పాల్గొన్నారు.





# జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# ఘనంగా సంత్‌సేవాలాల్ జయంతి వేడుకలు

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

బంజారాల ఆరాధ్యదైవం, శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి సందర్భంగా మండలంలోని పొట్టి గుబ్బడి తండాలో సేవాలాల్



మహారాజ్ సేవాలాల్ ట్రస్ట్ చైర్మన్ గూగుల్ మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కేతావత్ మాల్యానాయక్ భుక్యా హుస్సేన్, బానోత్ బిక్షపతి నాయక్, బానోత్ జైతి రాం నాయక్ పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ జయంతి

**నర్మెట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. గిరిజన సంఘాల నేతలు రాజకీయ పార్టీల



ఆధ్వర్యంలో పలు గ్రామాలలో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి, మండలశాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మీ, చెవుల పరశురాములు, గొల్లపల్లి బాలచందర్, వంగ భూపాల్‌రెడ్డి, కన్నబోయిన రామకృష్ణ, ప్రజ్ఞాపురం శ్రీధర్, బానోతు బాల్‌సింగ్, శంకర్ నాయక్, వెంకన్న, పవన్ నాయక్, లాలు, నవీన్ నాయక్, వాడపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు జిల్లా ఉపాధ్యక్షులుగా ఆకుల మహేష్‌పటేల్

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షునిగా రఘునాథపల్లి మండలకేంద్రానికి చెందిన ఆకుల మహేష్ పటేల్‌ను ప్రకటిస్తూ సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘం బలోపేతానికి, ఐక్యతకు కృషి చేస్తానని తెలిపారు. మున్నూరుకాపు కులబాంధవ్యులు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి వీరమల్ల రాజులకు కృతజ్ఞతలు తెలిపారు.



# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## నైపుణ్య శిక్షణలు మహిళల ఆర్థిక ప్రగతికి మార్గం

*నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

నైపుణ్య శిక్షణలు మహిళల ఆర్థిక ప్రగతికి మార్గమని ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అన్నారు. 15 ఫిబ్రవరి 2025 శనివారం రోజున ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ వరంగల్ సహకారంతో మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట వారి ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ నందు ట్రస్ట్ చైర్మన్



డా.మోహన్‌రావు అధ్యక్షతన సుమారు 60మంది నిరుపేద మహిళలకు ఉచిత మగ్గం శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హాజరైన సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ మట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని మహిళా సాధికారత సాధించడానికి మహిళలకు విద్య, ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి మార్గాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మగ్గం శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని కావున దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డా.మోహన్‌రావు, వైస్ ప్రెసిడెంట్ వినోద, ఎఫ్ఎంఎం సాంఘీక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్, స్వయం కృషి సంస్థ కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, ప్రతిభా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గిరగాని సుదర్శన్‌గౌడ్, సంస్థ మేనేజర్ అజయ్‌కుమార్‌తో పాటు ట్రైనర్స్ లక్ష్మి, షరీఫా, తదితరులతో పాటు సుమారు 60మంది మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన మహిళలకు మగ్గం సామాగ్రిని అందజేశారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

*నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

మృతురాలి కుటుంబానికి పీడీఎస్‌యు విద్యార్థి సంఘం తరుపున భాస్కర్‌కు 50 కేజీల బియ్యం అందజేశారు. స్థానిక నర్సంపేటలోని



హనుమాన్ టెంపుల్ దగ్గరలో ఉన్న ల్యాగల భాస్కర్ తన యొక్క భార్య అయిన ల్యాగల సుమలత గత కొన్ని రోజుల క్రిందట క్యాన్సర్ వ్యాధితో బాపడుతూ మరణించడం జరిగింది. వీరికి కూతురు ఐశ్వర్య కుమారుడు. మనోజ్‌లు ఉన్నారు. తాను కూలి పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న క్రమంలో తన యొక్క భార్య ఆరోగ్యం క్షీణించడంతో తనకున్న ఆస్తి అమ్మి వారి తన భార్యని కాపాడుకోలేకపోయాడు. తన పిల్లలే సర్వస్వంగా భావించి వారి భవిష్యత్తు కోసం ఇంకా చేద్దాం అన్న కూడా ఎలాంటి ఆర్థికం, ఇల్లు లేకుండ ఉండటంతో వీరికి సహాయ సహకారాలు అందించాలని పీడీఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ కోరారు.ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు నాయకులు సిద్దు, అశోక్, మోబిన్, అమీర్ పాల్గొన్నారు.

## శివాని పబ్లిక్‌స్కూల్‌లో స్వయం పరిపాలన దినోత్సవం

*నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

పట్టణంలోని మహేశ్వరంలోని శివాని పబ్లిక్ స్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. డీఈవోగా సౌమ్య, ఎంఈవోగా లొల్లాటి వైష్ణవి, ఏవోగా శ్రీజ, డిప్యూటి డీఈవోగా వెస్లీ, ప్రిన్సిపాల్‌గా సాయిప్రీతమ్, వైస్ ప్రిన్సిపాల్‌గా బొల్లేని రితీష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా చిన్నారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని అప్పుడే ఉన్నత స్థాయికి వెళ్లగలరని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా విచ్చేసిన వీరమల్ల మాధవరెడ్డి, ఉమామహేశ్వర్, కాసుల రవికుమార్, డైరెక్టర్ గిరగాని రాహుల్‌వర్మ, శ్రీరాం కిరణ్, సురేందర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అమూల్యమైన సందేశాలను పిల్లలకు అందించారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

*నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అదేవిధంగా మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పైసా గణేష్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ



పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి ఉందన్నారు. అదేవిధంగా త్రాగునీటి సౌకర్యం మూత్రశాలలు నిర్మించాలని రాభోయేది వేసవికాలం కాబట్టి విద్యార్థులకు సరిపడా త్రాగునీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చల్లగా నీరును విద్యార్థులకు అందించడం కోసం చలివేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన నాణ్యమైన భోజనం అందించకపోవడం వలనల విద్యార్థులు కొంత మంది తమ ఇండ్లలో నుంచి లంచ్ బాక్స్ తెచ్చుకొని తింటున్న పరిస్థితి ఉన్నది కావున ఇప్పటికైనా అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థులకు క్లాస్‌రూములను ఫ్యాన్ల సౌకర్యం కల్పించాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం పాఠశాలలో స్కావెంజర్ పోస్టులను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జయేందర్ వినయ్, వినయ్, సాయి, మణికంఠ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలి

*నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

రాభోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ సంఘాలు సమిష్టిగా కృషి చేసి బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్, సోల్తి సారయ్యగౌడ్‌లు అన్నారు. శనివారం బీసీ సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఉపాధ్యాయ శాసనమండలి (ఎమ్మెల్సీ) ఎన్నికలలో బీసీ సంఘాలు, ఉపాధ్యాయులు, ఉద్యమకారులు, సామాజిక సంఘాలు బలపర్చిన అభ్యర్థులను గెలిపించుకోవాడం కోసం నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం మండల గ్రామ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా కార్యదర్శి నీలారపు నరేందర్‌యాదవ్, నియోజకవర్గ నాయకులు సాంబరాతి మల్లేషం, ఖానాపురం మండల ఉపాధ్యక్షుడు గుండ్రాతి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కందికొండ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్‌కుమార్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, మారపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్పదేవాలయంలో ప్రత్యేక పూజలు

*నర్సంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

ఉత్తరాషాడ నక్షత్రంలో పడిపూజ మహోత్సవంలో భాగంగా శ్రీధర్మసస్య అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌గుప్తా ఆదేశాల మేరకు ఆలయ అధ్యక్షులు



సైఫా సురేష్ ఆధ్వర్యంలో ఉత్తరాషాడ నక్షత్ర శుభ ముహోర్తాన్ని పురస్కరించరుకొని అయ్యప్ప పంచలోహ విగ్రహానికి ఘనంగా అభిషేకాలు, మహాన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాతలు మాదారపు చంద్రశేఖర్ రాజ్యలక్ష్మి మహాన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైఫా సురేష్, దొడ్డ రవీందర్‌గుప్తా రాధిక, శ్రీరామ్ ఈశ్వరయ్య, ఇరుకుల్ల వీరలింగం, వంగేటి గోవర్ధన్, గుప్తా, ఇరుకుల్ల కోటేశ్వర్, చకిలం కృష్ణమూర్తి, శారద బొద్దుల దివాకర్, అనంతలరాం నారాయణ, మల్యాల రాజు, శ్రీలత, దొడ్డ వేణు, ఆకుల ప్రభాకర్, బండారుపల్లి చెంచారావు, పాలకుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దార్థలో స్వయంపాలన దినోత్సవ వేడుకలు

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్‌లో స్వయం పనిపాలన దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. తరగతి గదుల్లో పాఠశాలు బోధించడం



ఎంతో ఆకట్టుకుంది కాగా డీఈవోగా సహస్ర, ఎంఈవోగా త్రైత, పాఠశాల చైర్మన్‌గా జశ్వంత్, హెచ్‌ఎంగా తరుణ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్‌గా కరుణశ్రీ, ఎంపిడివోగా ప్రసన్న, ఎంపివో భరత్, డాక్టర్లుగా తిరుమల, వినోద్‌కుమార్, పీఈటీలుగా అమృత, వర్షిని, ప్రియాంక, హిమబిందులు వ్యహరించారు. ఈ సందర్భంగా పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుల పట్ల నిర్లక్ష్యం వహించరాదన్నారు. కష్టపడి చదివిన విద్యార్థికి ఉన్నత స్థానంలో ఉంటారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అండెం కర్ణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

*దుగ్గొండి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

మండలంలోని గుడ్డెల్గులపల్లి గ్రామానికి చెందిన మంద కుమారస్వామి, రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు. శనివారం మృతుడి కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించి ఎలా మృతిచెందారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మాజీ ఎంపిపి కాట్ల కోమల భధ్రయ్య, మాజీ సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి, నాయకులు మంద ఈశ్వర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలందరూ సమన్వయంతో పని చేయాలి

## ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే జీఎస్ఆర్

*టేకుమట్ల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలుపొందడం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు శనివారం అన్నారు. ఈ సందర్భంగా టేకుమట్ల మండల కేంద్రంలోని పి ఎమ్ ఆర్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ టేకుమట్ల మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో 24 గ్రామపంచాయతీలు, 9 ఎంపీటీసీ స్థానాలకు జరిగే స్థానిక పోరులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధికంగా గెలిపించడం కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను విస్తృత ప్రచారం చేస్తూ ప్రజాధరణ పొందాలని, కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న వివిధ విభాగాల ఇన్చార్జులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, బి ఆర్ ఎస్,



బిజెపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే సత్యనారాయణ రావు సూచించారు. త్వరలో టేకుమట్ల నూతన మండలానికి సింగిల్ విండో మంజూరు కాబోతుందని ఆయన అన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి 600 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టామని, రాబోయే రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక మెజార్టీ స్థానాలు గెలుచుకుని భూపాలపల్లి నియోజకవర్గం ముందంజలో ఉండే విధంగా ఉండాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం బడిన గిద్ద ముత్తారం కాల్వపల్లి గ్రామాలను నూతనంగా ఏర్పడ్డ టేకుమట్ల మండలంలో కలపాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు రెండు గ్రామాల ప్రజలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ట్రేడ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ (ఐతు ) కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ పులి తిరుపతిరెడ్డి, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ వాటి జిల్లా ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వైనాల రవీందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, దొంతుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆడేపు సంపత్, చిట్యాల ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి ఓరం సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతె రాజమోళి, మాదం కొమురయ్య, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోటగట్టయ్య, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు పెరుమాళ్ళ క్రాంతి గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొలుగూరి అనిల్, దుబ్యా ల మాజీ ఎంపీటీసీ పోలు దాసరి రాజేశం, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకురాలు, తదితరులు పాల్గొన్నారు.




# లక్ష్మినర్సింహా స్వామి వారిని దర్శించుకున్న టీ.ఎస్.జే.యూ నూతన కమిటీ

*రేగొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*



మండలంలోని కొడవటంచలోని సుప్రసిద్ధ పవిత్ర పుణ్య క్షేత్రమైన శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్.యూ.జే.ఐ) నూతన కమిటీ సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ప్రత్యేక కండువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవిందర్ లకు సభ్యత్వ నమోదు పుస్తకాలు అందజేశారు. జిల్లా సంయుక్త కార్యదర్షి బొచ్చు భూపాల్, కోశాధికారి సంగెమ్ శేఖర్, మీడియా ఇంచార్జి కార్యాకారి సతీష్, వినాయ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు చేస్తున్నారు

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య

*రేగొండ,ప్రభాతవార్త :*

నియోజకవర్గంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ విగ్రహం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. రైతులకు నీళ్లు అందించడానికి ఎస్సా రెస్పీ కాలువ పనులు చేపిస్తున్నారని అన్నారు. మీ సొంత లాభం కోసం మీ నాయకుడు, మీరు పార్టీలు మారి మా పైన ఆరోపణలు చేస్తున్నారా అని మండిపడ్డారు. మాపై ఆరోపణలు చేయడానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ కు, హింగే మహేందర్ కు అర్హత లేదని అన్నారు. మీ నాయకుని దగ్గర మీరు మెప్పు పొందేందుకు ప్రెస్ మీట్ నిర్వహించారని ఆరోపించారు. ఎస్సా రెస్పీ కాల్వ పనులు ఎలా నడుస్తున్నాయో ప్రజలు చూస్తున్నారని తెలిపారు. మీ ప్రభుత్వ హయాంలో పిచ్చి మొక్కలు పెరిగితే ఇప్పుడు పూడికతీత పనులు చేపట్టామని తెలిపారు. నియోజకవర్గంలో చెరువులు కుంటలు తెగి రైతులు ఇబ్బంది పడితే మీ నాయకుడు పట్టించుకోలేదని అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గెలిచిన వెంటనే నిధులు తెప్పించి చెరువులకు, కుంటలకు మరమ్మత్తులు చేపించారని గుర్తు చేశారు. ఇలాంటి పనికిమాలిన ఆరోపణలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడి పెల్లి విజ్జన రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పున్నం రవి, మేకల బిక్షపతి, ఎస్టీ సెల్ సెల్ మండల అధ్యక్షులు బానోతు రవీందర్, బుగులోని జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి, నాయకులు బొల్లపల్లి చంద్రమోళి గౌడ్, ఆకుతోట తిరుపతి, పల్నాటి శ్రీనివాస్, కోలేపాక ప్రసంగి,దుగ్యాల స్వామి, తిరుపతి, నిమ్మల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మీ సేవ సెంటర్లో అదనపు చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు

## భూపాలపల్లి తహశిల్దార్

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:*

మండలంలోని ప్రజలకు వారి అవసరానికి మీసేవ సర్వీస్ సెంటర్ లో అందించే సేవలకు మీసేవ సర్వీస్ ఉత్తర్వుల మెమో ప్రకారం చెల్లించాలని ఒకవేళ మీ సేవ సెంటర్లలో చార్జీలు వసూలు చేస్తే పౌరులకు అసంతృప్తికరమైన సేవలు ఇవ్వడం జరిగితే అట్టి మీసేవ సెంటర్ల మీద ఐటిఈ సి శాఖ ఉత్తర్వుల ప్రకారం వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని మరియు దళారులు ఎవరైనా సర్టిఫికెట్లు చేపిస్తామని డబ్బులు వసూలు చేసిన వారిపై చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోబడతాయని భూపాలపల్లి తహసిల్దార్ ఒక ప్రకటన లో తెలిపారు.

# సంఘాల కాల పరిమితి పెంచినందుకు సీఎం, మంత్రులకు కృతజ్ఞతలు

## ప్యాక్స్ అధ్యక్షులు సోమశాంత కుమార్

*మహాముత్తారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*



సహకార సంఘాల పదవీకాలం ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డికి, సహకార శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావుకి, ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మహ ముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు సోమశాంత కుమార్ శనివారం తెలిపారు. డైరెక్టర్ లు లింగమల్ల చిన్న రాజయ్య, అజ్మీరా సుజాత, వేల్పుల సమ్మక్క, కంపె రాజయ్య మరియు సోదారి మల్లమ్మ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

*రేగొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*



మండలంలో శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోతు రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద శ్రీ సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పండ్లు, స్వీట్లు పంపించేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారా జాతి ఔనాత్యాన్ని ప్రపంచానికి చాటేలా చేశారని అన్నారు. అహింసా సిద్ధాంతానికి పునాదాలు వేసి ఇతర కులాల వారికి కూడా ఆదర్శమూర్తిగా నిలిచారని అన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సేవాలాల్ మహారాజ్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో ప్రచురించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడి పెల్లి విజ్జన్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు పున్నం రవి, మేకల బిక్షపతి, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి దుగ్యాల స్వామి, బుగులోని జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి, నాయకులు బోల్ల పెల్లి చంద్రమోళి గౌడ్, బానోతు చందూలాల్, నరసయ్య నాయక్ పాల్గొన్నారు.

# వాయిదా పడ్డ కొడవటంచ టెండర్లు

*రేగొండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*

మండలంలోని కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి జాతర వేలం పాటలు వాయిదా వేశామని ఆలయ కార్య నిర్వహణ అధికారి మహేష్, చైర్మన్ ముల్కనూరు బిక్షపతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నిర్వహించాల్సిన టెండర్లు కొన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా వేసినట్లు తెలిపారు. తిరిగి ఈనెల 17 సోమవారం రోజున నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మార్చి 9 నుంచి 16 వరకు కొడవటంచ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరికాయలు పూజా సామాగ్రి అమ్ముకొనుటకు, కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకొనుటకు, లడ్డు, పులిహోర అమ్ముకొనుటకు సీల్డ్ టెండర్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతర సందర్భంగా తడకలు, పందిళ్లు వేయుటకు, రంగులు సున్నాలు వేయుటకు సీల్డ్ టెండర్, బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల టెండర్ దారులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో వేలంపాటలో పాల్గొనగలరని అన్నారు.

# ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

-ప్రత్యేక పూజలు నిర్వహించిన

ఎమ్మెల్యే మురళినాయక్

మహబూబాబాద్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త: శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని శనివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ క్యాంపు కార్యాలయం నుండి నృత్యాలు చేస్తూ ర్యాలీగా అనంతారం దగ్గర ఉన్న సేవాలాల్ ఆలయానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే మురళినాయక్ ఎండ్లబండిపై ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీసమేతంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు బోగ్ బండారో నిర్వహించారు.



అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారా జాతికి గొప్ప మార్గదర్శకులని, సమాజ సాంస్కృతిక, ఆధ్యాత్మిక అభ్యున్నతికి విశేషంగా సేవ చేసిన మహాను బావులని కొనియాడారు. సేవాలాల్ బోధనలు, ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం, వారి బోధనలు బంజారా జాతికే కాకుండా సమస్త మానవాళికి ప్రేరణగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు వెంకట్‌నాయక్, ఆయా మండలాల బంజారా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

బయ్యారం,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:



మండలంలోని నర్సాతండాలో సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్‌కు నైవేద్యంతో కూడిన బోగ్‌బండారో కార్యక్రమాన్ని నిర్వహించారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశమంతా సంచరిస్తూ బంజారాలకు హితబోధన చేసిన మహోన్నతమైన వ్యక్తి సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. స్థిర నివాసం ఆవశ్యకతను తెలిపి బంజారా జాతి మూఢ నమ్మకాలను, హింస, మద్యపానం తదితర వ్యసనాలకు బానిస కాకుండా స్వచ్ఛమైన జీవనం కొనసాగించాలని సేవాలాల్ మహారాజ్ హితోపదేశం చేశారన్నారు. సమాజ శ్రేయస్సు కోసం వారు చూపిన మార్గం ఆదర్శనీయం అన్నారు. బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారన్నారు. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టాలని, దాహంతో ఉన్న వారికి మంచినీరు ఇవ్వాలని, దారి తప్పిపోయిన వారికి మార్గం చూపాలని, సహాయం కోరిన వారికి అండగా ఉండాలని హితబోధ చేశారన్నారు. భూక్య లక్ష్మనాయక్, గుగులోతు రాజునాయక్, కృష్ణనాయక్, భీమా, రత్తు, సక్రు, వెంకట్రాం, భూక్య రాంజి, సైదులు, జవహర్‌లాల్, హరి, మంగిలాల్, సర్దార్, ప్రసాద్, బావ్‌సింగ్, శంకర్, మంగునాథ్, సాయికుమార్, మధు, మంగిలాల్, గాంధీ, పవన్, గణేష్ పాల్గొన్నారు.

## మీ సేవ కేంద్రాల తనిఖీ

బయ్యారం,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:

కొత్త రేషన్ కార్డుల సేవలు నిరంతర ప్రక్రియ అని ప్రజలు సహకరించాలని ఈడిఎం ప్రశాంత్ అన్నారు. ఈఎస్డి కమిషనర్, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశాల మేరకు కొత్తగా ప్రవేశపెట్టిన రేషన్‌కార్డుల్లో భాగంగా మీసేవ కేంద్రాల పనితీరుతో పాటు ఆధార్ సెంటర్‌లను శనివారం ఈడిస్టిక్ మేనేజర్ ప్రశాంత్, టిజిటిఎస్ డిఎం రఘుపతిలు పరిశీలించి తనిఖీ చేశారు. మీసేవ నిర్వాహకులందరు అధనపు రుసుం వసూలు చయకూడదన్నారు. మీసేవ కేంద్రానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా ఉండాలన్నారు. ప్రజలు మీసేవ కేంద్రాల్లో ఏదైనా సమస్య ఎదుర్కొన్నట్లైతే టోల్ ఫ్రీ నెంబర్ 1100కి పిర్యాదు చేయాలన్నారు.



## పోలీస్ బలగాల మధ్య మాజీ ఎమ్మెల్యే పూజలు

-దమ్ముంటే ఎమ్మెల్యే రాజీనామా చేసి గెలవాలని సవాలు విసిరిన

-మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:



ఇటీవల మాజీ ఎమ్మెల్యే ఆలయ భూమి తనదే అనడంతో వివాదం ముదరడంతో శనివారం సేవాలాల్ మహారాజ్ ఆలయానికి పోలీస్ బలగాల మధ్య తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దంపతులు సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు బోగ్ బండారో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసులతో ఆలయానికి వెళ్లకుండా అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదన్నారు. దమ్ముంటే ఎమ్మెల్యే మురళినాయక్ రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి గెలుస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటామన్నారు. మేము శాంతియుతంగా ఆలయానికి వెళ్తుంటే వందలాది మంది పోలీసులతో అడ్డుకోవాలని చూడడం దుర్మార్గం అన్నారు. ఆలయం ఎవరి సొత్తు కాదని నేను నా సొంత ఖర్చుతో ఆలయాన్ని నిర్మించుకున్నానని అక్కడకి ఎలా వెళ్తున్నారని మండిపడ్డారు. కొద్దిసేపు పోలీసులకు, మాజీ ఎమ్మెల్యేకు వాగ్వివాదం జరిగిన అనంతరం మాజీ ఎమ్మెల్యేను పోలీస్ బలగాల మధ్య ఆలయానికి తీసుకెళ్లి మొక్కులు చెల్లించుకున్న తర్వాత వెనక్కి పంపించారు. ఈ పూజా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట సేవాలాల్ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌బుక్‌ల పంపిణీ

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:



శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల సందర్భంగా శనివారం మానుకోట శివారు సాలర్‌తండా ప్రాథమిక పాఠశాలలో గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకులు కిషన్‌నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పుస్తకాలు, పెన్సిల్స్, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ స్ఫూర్తితో విద్యార్థులు చదువుకోవాలని అన్నారు. మహిళల చైతన్యం కోసం విద్య కోసం సామాజిక మార్పు కోసం బంజారా జాతి విజ్ఞానం కోసం ఎంతో కృషిచేశారన్నారు. సమాజంలో బంజారాలు ధర్మం కోసం పనిచేయాలని, జాతి మెల్కొలుపులో భాగస్వాములు కావాలని అన్నారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రిజ్వానా, బానోత్ వెంకన్న, లింగాల సాగర్, లలిత, యాకమ్మ, విజయ, రమ్య, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు జిల్లా అధ్యక్షుడు మనోహర్ చౌహాన్, విద్యార్థులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం

## ఘనంగా ధర్మబిక్షం 103వ జయంతి వేడుకలు

కురవి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాట యోధులు, నల్గొండ మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మబిక్షం 103వ జయంతి వేడుకలను సిపిఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి పొగుల శ్రీనివాస్‌గౌడ్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, టిజెడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్‌గౌడ్‌లు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో దొంతు రామ్మూర్తిగౌడ్, బండారి రమేష్‌గౌడ్, బాలగాని నవీన్‌గౌడ్, గడ్డం బాబు, రాజన్న, వీరన్న, నాగరాజు, సమ్మయ్య, అనిల్, వెంకన్న, నాగేశ్వరరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీటి రోడ్డు పనులను త్వరగా పూర్తిచేయాలి

బయ్యారం,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:



మండలంలోని చోక్లతండా నుండి బయ్యారం మండల కేంద్రం వరకు బీటి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసి పార్టీ డిమాండ్ చేశారు. చోక్లతండా నుండి వెంకట్రాంపురం మీదుగా బయ్యారం మండల కేంద్రానికి అక్కడి నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి బీటి రోడ్డు మంజూరై పనులు ప్రారంభించి సుమారు ఐదు నెలలు కావొస్తున్న నేటి వరకు పనులు పూర్తి చేయకపోవడంతో రోడ్డుపై ఉన్న దొడ్డు కంకరతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు సరిగా లేకుండా కంకర తేలి ఉండడంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పనులు జాప్యం చేయడం వలన జరిగే ప్రమాదాలకు ప్రభుత్వ అధికారులు, కాంట్రాక్టర్‌లు బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ సభ్యుడు రామచంద్ర మురళి, తిరుమలేష్, బెల్లం సోమక్క, కొండ సాయమ్మ, దిడ్డి లింగయ్య, వల్లాల బిక్షం, సింధు శోభన్, పొతుల శ్రీహరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నూతన బిజెపి జిల్లా అధ్యక్షునికి అభినందనలు

బయ్యారం,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన వల్లబు వెంకటేశ్వర్లును శనివారం బయ్యారం మండల నాయకులు జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి రవిరాథోడ్ ఆధ్వర్యంలో కలిసి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మహిళా ఉపాధ్యక్షురాలు ఉపేంద్ర, మాజీ ప్రధాన కార్యదర్శి బిజ్జ కనకయ్య, మెరుగు ఐలయ్య, రామ్‌దాస్, వున్నం రామారావు పాల్గొన్నారు.



# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

మరిపెడ,ఫిబ్రవరి15,(ప్రభాతవార్త):

గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకలను బహుజన సమాజ్‌పార్టీ మండల అధ్యక్షుడు జినక కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా మహబూబాబాద్ జిల్లా బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జ్ తేజావత్ అభినాయక్ పాల్గొని సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోల్కొండ, ఎర్రకోట మీద జెండా ఎగురవేయాలని గోరూర్ గోర్ వట్‌ను స్థాపించాలనే లక్ష్యంతో గిరిజనులు ముందుకెళ్లాలన్నారు. సద్గురు సేవాలాల్



మహారాజ్ కలలు కన్నది బహుజన రాజ్యం కొరకే అన్నారు. సేవాలాల్ మహారాజ్ మధ్యయుగ సాదువులు, సంతువుల లాగా కుల వ్యవస్థను నిరసించడం జరిగిందన్నారు. కబీర్‌దాస్, చొక్కామేళా, వీరబ్రహ్మేంద్రస్వామి, లింగ బసవేశ్వర స్వామి మాదిరిగా సంతు సేవాలాల్ సామాజిక చైతన్యం చేయడం జరిగిందన్నారు. మూఢ నమ్మకాలను నిరసించాలని గిరిజన జాతి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారన్నారు. సేవాలాల్ మహారాజ్ చేసిన గొప్ప సాంఘిక విప్లవం ద్వారా సంచార జీవనాన్ని గడిపిన గోర్ బంజారాలు నేడు తండాలలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు మోహన్, లింగనాయక్, మల్సూర్, వీరన్న, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి పంటకు క్వింటాల్‌కు రూ.25వేలు ప్రకటించాలి

మరిపెడ,ఫిబ్రవరి15,(ప్రభాతవార్త):



మిర్చి పంటకు కనీస మద్దతు ధర రూ.25వేలు ప్రకటించాలని మహబూబాబాద్ జిల్లా సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు అలువాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కందుల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండించిన మిర్చి పంట ధర దారుణంగా పడిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాల్‌కు రూ.25వేల నుండి 12వేలకు తగ్గించి వ్యాపారులు రైతులకు గిట్టుబాటు ధర లేకుండా చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. మిర్చి బోర్డు ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంతో పాటు మార్కెట్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ మెనిఫెస్టోలో మిర్చి పంటకు కనీస మద్దతు ధర రూ.15వేలు ఇస్తామని ప్రకటించి ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న, కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్, దొంతు మమత, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేవలాల్ మహారాజ్ జయంతి

ఇనుగుర్తి (ప్రభాతవార్త) ఫిబ్రవరి 15

మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను మాజీ సర్పంచ్ జాటోత్ అరుణ హరిచంద్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు మండలంలోని పలు గ్రామాల నుండి గిరిజనులు పెద్ద ఎత్తున హాజరై సేవాలాల్ మహారాజ్ యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం మాజీ సర్పంచ్ జాటోత్ అరుణ హరిచంద్ నాయక్ మాట్లాడుతూ బంజార జాతిని చీకటి నుండి వెలుగులోకి తీసుకొచ్చిన చైతన్య మూర్తి అని బంజారుల సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు పాటుపడిన గొప్ప వ్యక్తిని కొనియాడారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గిరిజన మాజీ ప్రజా ప్రతినిధులు,గిరిజన యువకులు,వివిధ పార్టీల రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

నర్సింహులపేట,(ప్రభాతవార్త



రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు గడ్డి వెంకటరెడ్డి అన్నారు.శనివారం ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మూడు నెలల కమిషన్ తో పాటు గుమస్తాల కిరాయిలు,ఇంటి అద్దెలు,అమాలి చార్జీలు కూడా అప్పులు తెచ్చి షాపులకు కడుతున్నామని డీలర్ల ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి డీలర్లను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.రేషన్ డీలర్లకు రూ.5000 ల గౌరవ వేతనం,క్వింటాలుకు రూ.300 ల కమిషన్ చెల్లిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొబ్బ సోమిరెడ్డి,కార్యదర్శి వీరస్వామి,మండల ఉపాధ్యక్షుడు గుండాల భిక్షం,కోశాధికారి మాశెట్టి విజయ,ప్రచారకర్త పొన్నం ప్రభాకర్,ప్రమీల,శంకర్,రేణుక,రామ్మూర్తి, వీరన్న,దేవయ్య,శ్రీధర్,జయమ్మ,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజలు

నర్సింహులపేట,(ప్రభాతవార్త



మండలంలోని అజ్మీరతండా లో గ్రామపంచాయతీ పరిధిలోని సేవాలాల్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.గిరిజన ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ 286వ జయంతి వేడుకలను గిరిజనులు ప్రత్యేకంగా బెల్లం నెయ్యితో తయారు చేసిన ప్రసాదం నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా సేవాలాల్ ఆలయ పూజారి బానోతు వెంకన్న మాట్లాడుతూ..సంత్ సేవాలాల్ మహారాజ్ మార్గదర్శకుడని,నిజాం,మైసూర్ రాజులపై ప్రజలను ఇబ్బంది పెడుతున్న పాలకులపై అప్పట్లో యుద్ధం చేశాడని గుర్తు చేశారు. సంత్ సేవాలాల్ మహారాజ్ అందరికీ ఆదర్శమని,ఆయన అడుగుజాడల్లో యువత ముందుకెళ్లాలని సేవాలాల్ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరికి అనుసరణీయమని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు నాగేష్,భూక్యా అనిల్ నాయక్,నగేష్ నాయక్,సుధాకర్ నాయక్,శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు

చిన్నగూడూరు,ఫిబ్రవరి15,(ప్రభాతవార్త



మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకలను నూతన ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోగ్‌బండారో పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ డి.ఎస్ వెంకన్న మాట్లాడుతూ సేవాలాల్ తన జీవితాన్ని బంజార జాతి కోసం త్యాగం చేసి జాతిని జాగృతం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్ హిర్యా, బోడ బాలాజీనాయక్, బోడ కిరణ్, యాకన్ననాయక్, వెంకన్న, భర్తపురం కొమురెల్లి, ఎడ్ల మల్లయ్య, గంగరాజు, గోపికృష్ణ, బోడ చిన్న బాలాజీ, బానోత్ కృష్ణ, జ్యోతి, వీరాసింగ్, రాంచందర్‌నాయక్, వినోద్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడా దుస్తుల పంపిణీ

చిన్నగూడూరు,ఫిబ్రవరి15,(ప్రభాతవార్త



మండలంలో క్రీడలను ప్రోత్సహించడానికి మండలకేంద్రానికి చెందిన క్రీడాభిమాని గంగాధరి అనిల్ క్రీడాకారులకు క్రీడాదుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థులు, యువకుల్లో దాగిఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడంలో భాగంగా క్రీడాకారులను ప్రోత్సహించడానికి తనవంతుగా తనవంతుగా దుస్తులను పంపిణీ చేశానన్నారు. క్రీడా కారులకు ఎల్లవేళల తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నగూడూరు పాఠశాల పిడి జక్కి నాగేశ్వరరావు, గాడిపల్లి అనిల్, గంగాధరి ఉప్పలయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కష్టపడ్డాం అవకాశం ఇవ్వండి

నెల్లికుదురు,ఫిబ్రవరి 15, (ప్రభాతవార్త



కాంగ్రేస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీకోసం కష్టపడ్డామని, మండల జడ్పిటీసిగా బిసికి అవకాశం వస్తే తమకు అవకాశం కల్పించాలని కోరుతూ హైద్రాబాద్ గాంధీ భవన్‌లో శనివారం పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వివరించినట్లు కాంగ్రేస్ పార్టీ యువనాయకుడు వరిపెల్లి పూర్ణచందర్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...స్పందించిన పిసిసి కష్టపడ్డవారికి తప్పకుండా ప్రతిఫలం ఉంటుందని భరోసా కల్పించినట్లు తెలిపారు.

## ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుండి పడి వ్యక్తి మృతి

కురవి,ఫిబ్రవరి15,(ప్రభాతవార్త):

మండలంలోని చంద్రుతండాకు చెందిన ధరంసోత్ శంకర్(38) శనివారం రాత్రి తన ఇంటి డాబాపై నిద్రించుటకు వెళ్లి రాత్రి 11గంటల సమయంలో మూత్ర విసర్జనకు లేచి దిగుతుండగా ప్రమాదవశాత్తు డాబాపై నుండి పడాడు. తీవ్ర గాయాలు కాగా కుటుంబ సభ్యులు 108ద్వారా అంబులెన్స్‌లో మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించాడు.

## ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్‌లో సత్తా చాటిన స్టూడెంట్స్

### -కేయూ వీసీ ప్రతాప్‌రెడ్డి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*

శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఎస్ఆర్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఒలంపియాడ్ పరీక్షల్లో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు సత్తా చాటారని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. తెలంగాణ బిగ్గెస్ట్ ఒలంపియాడ్‌ను గత నెలలో ఎస్ఆర్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించగా గణిత, సైన్సు, ఇతర పోటీల రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి విజేతలకు అవార్డుల ప్రధాన కార్యక్రమం కాకతీయ యూనివర్సిటీలోని ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్



ఛాన్సలర్ ప్రతాపరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు అవార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ఎస్ఆర్ఎఫ్ ఆధ్వర్యంలో ఒలంపియాడ్ నిర్వహించడం గొప్ప విషయం అని, సమాజ హితం కోసం ఎస్ఆర్ఎఫ్ సేవలు బేష్ అని కొనియాడారు. అలాగే పలు రంగాల్లో ప్రతిభ చాటుతున్న ఉపాధ్యాయులను, ఉద్యోగులను గుర్తించి అవార్డులను అందజేయడం ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్‌కే దక్కుతుందని, రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఆర్ఎఫ్ ఒలంపియాడ్ కు వేలాది మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారని, వారిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు అవార్డుల పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. భవిష్యత్తులో సమాజం కోసం ఎస్ఆర్ఎఫ్ మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించాలని, ఈ ఒలంపియాడ్ విద్యార్థుల ప్రతిభకు కొలమానంగా నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకోగా, ప్రముఖులను గజమాలతో ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ రామచందర్, ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, ఎస్వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ తిరుమల్ రావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నారాయణ, జర్నలిజం డిపార్ట్మెంట్ హెడ్ మల్లేశ్వర్, కేయూ పాలకమండలి సభ్యులు చిర్ర రాజు, ఎస్సార్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ అమరేష్, మోటే చిరంజీవి, శశి, తుమ్మ శరత్, నిర్వాహకులు పాల్గొన్నారు.

## కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన అద్విత

*రఘునాథపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన గర్వందుల




అశోక్ కుమార్తె అద్విత జనగామ జిల్లా కేంద్రంలో ప్రైవేటు పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఇటీవల వైజాగ్‌లో నిర్వహించిన కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్‌లో మొదటి బహుమతి గోల్డ్ మెడల్ సాధించింది. విద్యార్థి చూపిన ప్రతిభకు పలువురు అభినందనలు తెలిపారు.

## రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్య

*జనగామ టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :*

జనగామ రైల్వేస్టేషన్ సమీపంలో రైలుకిందపడి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వేపోలీసులు తెలిపారు. మృతుడు రఘునాథపల్లి గ్రామానికిచెందిన గండ్ర దినేష్‌గా గుర్తించినట్లు వారు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు వారు తెలిపారు.

## ఒత్తిడిని పక్కనపెట్టి పట్టుదలతో ముందుకు వెళ్లాలి

### -తహసీల్దార్ ఫణికుమార్

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఒత్తిడి పక్కనపెట్టి పట్టుదలతో ముందుకు వెళ్లాలని తహసీల్దార్ ఫణికుమార్ మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందుకు



ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్రీరాం సునీత అధ్యక్షతన వహించగా మండల తహసీల్దార్ ఫణికుమార్ పరిశీలకులుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒత్తిడిని పక్కనపెట్టి ప్రశాంతమైన వాతావరణంలో తగు జాగ్రత్తలు తీసుకుని పరీక్షలు వ్రాస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చున్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని ఫలితాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులకు, కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి ఉన్నతమైన పేరు తీసుకొచ్చే విధంగా పదవతరగతి పరీక్షలు వ్రాయడానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాగి శశిధర్, కే.సంతోష్‌కుమార్, పిన్నింటి బాలాజీరావు, సిహెచ్ మాదవి, గజవెల్లి సుందర్, వర్దెల్లి సతీష్‌కుమార్, రమాదేవి, వీరగోని స్వప్న, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్, జావెద్ తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌లకు గృహాలు మంజూరి చేయాలి

*దుగ్గొండి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇండ్లులేని నిరుపేదలకు గృహాలు మంజూరి చేయాలని తాడు మండల అధ్యక్షుడు బూర రామకృష్ణగౌడ్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో శనివారం ఆటో డ్రైవర్లు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో డ్రైవర్లు ఆరు లక్షల పైచిలుకు ఉన్నారన్నారు. ఇల్లులేని ఆటో డ్రైవర్లు చాలా మంది ఉన్నారని అద్దె ఇళ్లల్లో ఉంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నారన్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లను గుర్తించి ఇండ్లులేని పేదలకు గృహాలు మంజూరి చేసి ఆదుకోవాలన్నారు. ఉచిత పథకాల ద్వారా ఇప్పటికి 60మంది ఆటో డ్రైవర్లు మృతిచెందారన్నారు. 50 సంవత్సరాలు నిండిన వారికి పెన్షన్ మంజూరి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, సాంబమూర్తి, సాగర్, కుమార్, శివ, రాజు, సురేష్, పెద్ద రాజు, రహీమ్, తిరుపతి, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

*నెక్కొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త*

మండలంలోని సూరిపల్లి మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె భద్రయ్య- కోమలల కుమారుడు వంశీ- సృజనల వివాహ వేడుకలకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పాల్గొని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మారం రాము, మాజీ ఎంపిపి రమేష్, సంగని సూరయ్య, గుంటుక సోమయ్య, దొనికెల సారంగపాని, ఈదునూరి యాకయ్య, హరికిషన్, వెంకన్న, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## స్ట్రీట్ వేండర్స్ మండల కమిటీ

*కేసముద్రం ఫిబ్రవరి 15 ప్రభాతవా ర్త*

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో వాంకుడోత్ అంజారి ఆధ్వర్యంలో శనివారం స్ట్రీట్ వెండర్స్ సమావేశమాయ్యారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, సిఐటియు



సీనియర్ నాయకులు చాగంటి కిషన్ మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని చిరు వ్యాపారం చేసుకుని జీవనాన్ని సాగిస్తున్న స్ట్రీట్ వేండర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి ఆదుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో స్ట్రీట్ వేండర్స్ కు వ్యాపార నిమిత్తం ప్రత్యేక స్థలం కేటాయించాలని అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వాంకుడోత్ అంజారి, కార్యదర్శిగా భానోతు శ్రీను, ఉపాధ్యక్షులుగా అజ్మీర అనిల్, కోశాధికారిగా ఎలేందర్ ,సహాయ కార్యదర్శులు బానోతు రాజు, బాదావత్ సూర్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యాకయ్య భూక్య లక్ష్మి వాంకుడోత్ చంద్రబాను బోడ పద్మ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో ఘనంగా సేవాలాల్ జయంతి

*గూడూరు ఫిబ్రవరి 15 ప్రభాతవార్త*

గూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో బంజారల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ని, మండల సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీనునావత్ రమేష్ నాయక్



మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ తన బాల్యం నుండి బ్రహ్మ చారి గా ఉంటూ బంజార సమాజం కోసం,జంతుబలి, మద్యం, ఇతర వ్యసనాల పట్ల దూరంగా ఉండి, జగదాంబ మాత ను కొలవాలని బంజారాలకు ఊరు, ఊళ్ళు తిరిగి హిత బోధ చేసే వారని కొనియాడారు. సేవాలాల్ మహారాజ్ బోధనలను ప్రతి బంజార పౌరులు పాటించాలని సూచించారు, ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అంగోత్ ధర్మానాయక్, భూక్యా బాలు నాయక్, వ్నా కు డోత్ భరత్ నాయక్, శ్రీ వాల్య నంద కన్నె గురు స్వామి, వంకుడోత్ గోపి నాద్, పుల్యా సాదు, వివేక్, వీరన్న, శ్రీనివాస్, చందా, ఈరు, లక్ష్మన్ , రాజు , నరసింహ,సురేందర్, మాలు సాదు, లాలు, తదితరులు పాల్గొన్నారు.

## పీఎం శ్రీ పథకానికి ఎంపికైన

# పాఠశాలల్లో సదుపాయాల కోసం చర్యలు చేపట్టాలి

### జయశంకర్ భూపాలపల్లి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

పిఎం శ్రీ పథకానికి ఎంపిక చేసిన పాఠశాలల్లో సదుపాయాలు కల్పన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యా శాఖ అధికారులతో పిఎం శ్రీ నిధులు వినియోగం, సమగ్ర శిక్షా నిధులు ఖర్చులు, 10 వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధన, ఆపార్ నమోదు, డిఎస్సీ 2008 అభ్యర్థులకు నియామక పత్రాలు జారీ తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఎం శ్రీ పథకం క్రింద జిల్లాలోని టీఎస్ ఎంఎస్ మల్హర్, జడ్పిహెచ్ఎస్ టేకుమట్ల, కాళేశ్వరం, గొల్లబుద్దారం, చెల్పూర్, టీఎస్ డబ్ల్యు ఆర్ ఈ ఎస్ చిట్యాల, టిఎస్ ఎంఎస్ ఘన్‌పూర్, ఎంపిపిఎస్ యమన్‌పల్లి పాఠశాలలు ఎంపిక చేసినట్లు తెలిపారు. పిఎం శ్రీలో ఎంపిక చేసిన ఎనిమిది పాఠశాలలకు 73,76,640 రూపాయల నిధులు కాగా ఇప్పటి వరకు 49,29,356 రూపాయలు ఖర్చు చేశారని, మిగిలిన నిధులలో నిర్దేశించిన పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. మొదటి దశలో మంజూరు చేసిన నిధులు వినియోగం అయితేనే రెండో విడత నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. పిఎం శ్రీ నిధుల పర్యవేక్షణకు ఎం ఈ ఓ లు నోడల్ అధికారులుగా వ్యవహరించాలని, ఆయా పాఠశాలల్లో జరుగుతున్న పనులను నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. పాఠశాలలో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు, కంపోస్టు, స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహణ, సోలార్ విద్యుత్తు, గ్రీన్ పాఠశాలలు, ఏకో పార్కు, చారిత్రక ప్రాంతాలకు విద్యార్థులకు విజ్ఞాన, విహార యాత్రలు నిర్వహించాలని తెలిపారు. విద్యార్థులకు వివిధ అంశాలలలో క్రీడలు, వ్యాసరచన వంటి పోటీలు నిర్భహించి బహుమతులు అందచేయాలని సూచించారు. పిఎం శ్రీ నిధులతో చేపట్టిన కార్యక్రమాలతో డాక్యూమెంట్ తయారు చేయాలని అన్నారు. బాలికలకు స్వీయ రక్షణ కార్యక్రమాలు.నిర్భహించాలని, అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో అత్యవసర సేవల ఫోన్ నంబర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆటలు ఆడించాలని, అందుకు కావాల్సి న మెటీరియల్ అందుబాటులో ఉంచాలని అన్నారు. యు డైస్ నమోదులో జాప్యం జరగొద్దని ఆదేశించారు. ఉన్నతి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. 10 తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలన్నారు. సమయం ఉన్నందున సబ్జెక్టుల్లో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని తెలిపారు. నమూనా పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు పరీక్షలు అంటే భయం పోగొట్టాలని అన్నారు. డిఎస్సి 2008 లో ఎంపికైన అభ్యర్థులు జిల్లాలో 43 మంది ఉన్నారని, వారందరి విద్యార్హతలు పరిశీలించి, ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా పకడ్బందీగా నియామకాలు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల నమోదు ఆపార్ ప్రక్రియ 58 శాతం పూర్తి అయిందని మిగిలిన శాతం పూర్తి చేసిన నూరు శాతం నామోదు పూర్తి చేయాలని ఆదేశించారు. పిఎం శ్రీ క్రింద ఎంపిక చేసిన పాఠశాలల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పిఎం శ్రీ పథక లక్ష్య సాధనకు కృషి చేయాలని స్పష్టం చేశారు. పథక సమాచారం ఎప్పటికప్పుడు అందించడానికి వీలుగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లతో వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేయాలని డీఈఓకు సూచించారు. పాఠశాలల్లో పచ్చదనం పెంపుకు విరివిగా మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్క సంరక్షణకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులకు వర్షపు నీరును భూమిలోకి ఇంకింప చేయు కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, ఎఫ్ఏఓ కార్తీక్, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రతీక్షణం సద్వినియోగం చేసుకోవాలి

### - చదువుతోపాటు ఆరోగ్యంపై దృష్టిసారించాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

జనగామ టౌన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :

పదో తరగతి వార్షిక పరీక్షల సన్నద్ధతకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, అందుకు అనుగుణంగా చదవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని గీతాంజలి పబ్లిక్ పాఠశాలలో ఎస్సీ, బీసీ, మైనారిటీ వసతి గృహాలకు చెందిన పదవతరగతి విద్యార్థినీ విద్యార్థులకు 2024-25 వార్షిక పరీక్షలపై ప్రేరణ అవగాహన తరగతుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ముఖ్యఅతిథిగా పాల్గొని, విద్యార్థుల్లో ఉత్తేజాన్ని కలిగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా పది పరీక్షలకు 31రోజుల వ్యవధి మాత్రమే ఉందని, ఎట్టి పరిస్థితుల్లోనూ సమయాన్ని వృథా చేయొద్దని, ప్రతి క్షణాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఏ, బీ, సీ, డీ విభాగాల వారీగా సిలబస్ ను పూర్తిచేసుకోవాలని, ఇప్పటివరకు నేర్చుకుంది, చదివింది ఒక ఎత్తు అయితే పరీక్షలు పూర్తయ్యేంత వరకు విద్యార్థులు చేసే కృషి చాలా ప్రాధాన్యత కలిగిందన్నారు. ఈ వార్షిక పరీక్షల సన్నద్ధతకు ఆరు సూత్రాలను తప్పనిసరిగా అనుసరించాలని, వాటిలో యాక్షన్ ప్లాన్, స్మార్ట్ వర్క్, ఆరోగ్యం, మంచినిద్ర, సాధన, ప్రేరణ వంటి సూత్రాలను పాటిస్తూ ప్రతి విద్యార్థి పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి, రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఎస్సిడిఓ విక్రమ్, మైనారిటీ సంక్షేమ ప్రిన్సిపాల్స్ కుమారస్వామి, అనిల్, ఎస్సీ, బీసీ వసతి గృహాల అధికారులు, నిపుణులు, తదితరులు పాల్గొన్నారు.




# సద్గురు సంత్‌సేవాలాల్ సేవలు ఎనలేనివి

### - నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నెక్కొండ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త



సద్గురు సంత్‌సేవాలాల్ బంజారాలకు చేసిన సేవలు ఎనలేనివని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శనివారం గొట్టకొండతండా అజ్మీర మంగ్యానాయక్‌తండాలో సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మూడు శ్రీను వైస్ ప్రెసిడెంట్ బానోతు రమేష్ గుగులోతు గణేష్‌లు ఏర్పాటు చేసిన సంత్‌సేవాలాల్ జయంతి కార్యక్రమాని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని సద్గురు సేవాలాల్ లంబాడీల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడువాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటి చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో పల్లె ప్రకృతి వనం..!

### -జిల్లాలో హట్‌టాపిక్‌గా మారిన వ్యవహారం

### -ప్రభుత్వ ప్రాపర్టీపైనే కబ్జారాయుళ్ల కన్ను..!

### -చర్యలు లేకుంటే కలెక్టర్ దృష్టికేనంటు చర్చలు

కాటారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త

కాటారం మండలం రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని లింగయ్యకుంటలో చేపట్టిన పల్లె ప్రకృతి వనం కబ్జా కోరల్లో కొనసాగుతుంది. ఇటీవలి పల్లె ప్రకృతి వనంలో వేపుగా పెరిగిన చెట్లను కబ్జాదారులు నరికివేశారు. దీంతో స్థానిక పంచాయతీ కార్యదర్శి కాటారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు




చేసినట్లు సమాచారం. పల్లె ప్రకృతి వనం కోసం లింగయ్యకుంటలో ఎనిమిది ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. అప్పటి నుండి కబ్జాదారులు సరైన అదునుకోసం వేచి చూసి ఇటీవలె పల్లె ప్రకృతి వనంలో పెరిగిన చెట్లను ఏకంగా తొలగింపజేశారు. ప్రభుత్వ పరంగా ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనంనే ఏకంగా కబ్జాదారులు కబ్జాలు చేస్తుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏందోనని స్థానికులు చర్చించుకోవడం గమనార్హం. మండల అధికారులు సరైన చర్యలు చేపట్టకపోతే ఇట్టి విషయంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకు కొంతమంది సిద్ధం అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి కబ్జాకు యత్నించిన వారు ఎవరో గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోకపోతే రేగులగూడెంకు చెందిన పల్లె ప్రకృతి వనం కబ్జారాయుళ్ల పాలిట వశం కాకపోదు. కాటారం మండలంలోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమాలకు, భూకబ్జాలకు, దౌర్జన్యాలకు నెలవుగా మారిందనే చెప్పుకోవచ్చు. ఈవిషయంపై అధికారులు ఏంత మేరకు స్పందిస్తారో వేచి చూడాలని స్థానికులు చర్చింకుంటున్నారు.



# సంక్షేమ వసతిగృహాలను తనిఖీ చేసిన కలెక్టర్

మహబూబాబాద్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త:

జిల్లాలోని మహాత్మ జ్యోతిబాపూలే, గిరిజన సంక్షేమ వసతి గృహాన్ని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు. వంటగదిని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి ఆహారం గురించి అడిగి తెలుసుకున్నారు. సాయంత్రం స్నాక్స్, చదువు ఎలా ఉందని తెలుసుకున్నారు. గిరిజన సంక్షేమ హాస్టల్‌లో డైనింగ్‌హాల్‌ను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న మెనూను



తెలుసుకున్నారు. చేతిపంపు వద్ద అపరిశుభ్రంగా ఉండగా వెంటనే తొలగించాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహాల్లో పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేవిధంగా శానిటేషన్ నిర్వహించాలన్నారు. షెడ్యుల్ ప్రకారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు వారిగా ఉత్తమ ఫలితాలు సాదించుటకు కృషిచేయాలన్నారు. వసతి గృహాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. కలెక్టర్ వెంట వసతి గృహాల ప్రిన్సిపల్, హాస్టల్ వెల్ఫేర్ అధికారి, సిబ్బంది ఉన్నారు.